



# నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

# నల్లగొండ

08 పేజీలు | బుధవారం 15 నవంబర్ 2023 | www.navatelangana.com




## వామపక్ష ప్రజాస్వామిక ,లౌకిక సామాజిక శక్తులను గెలిపించండి

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 30న జరగనున్న తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో వామపక్ష ప్రజాస్వామ్యక, లౌకిక, సామాజిక శక్తులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు కోరారు. మంగళవారం ఆలేరు మండల కేంద్రంలో ఎలగందుల మినీ ఫంక్షన్ హాల్ లో సీపీఐ(ఎం) ఆలేరు నియోజకవర్గం సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని రానివ్వకుండా నిలువరించేందుకు సీపీఐ(ఎం) నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, కేవలం డబ్బులు, మద్యం ప్రజల్లోకి విచ్చలవిడిగా తీసుకెళ్లి గెలవాలని ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ,బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలన్నీ ఒకే తాటికి చెందినవన్నారు. సీపీఐ(ఎం) పోటీ చేస్తున్న చోటా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) పోటీ చేయని చోటా వామపక్ష ప్రజాతంత్ర శక్తులు, సామాజిక శక్తులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, నాయకులు బబ్బురి పోశెట్టి, ఎంఏ. ఇక్బాల్, దుపటి వెంకటేష్ ,బొలగాని జయరాములు, మద్దెపురం రాజు ,రేకల శ్రీశైలం, వేముల బిక్షం , పోతరాజు జహంగీర్ ,బబ్బురి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మంచి ప్రభుత్వం కోసం ఆలోచించండి

- భగత్ గెలుపు బాధ్యత మీది.. అభివృద్ధి బాధ్యత నాది
- జానారెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదు
- ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్

నవతెలంగాణ -మిర్యాలగూడ

మన తలరాతను మార్చేది ఓటు హక్కు.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది కీలకం.. అలాంటి ఓటుని ఆలోచించి మంచి నాయకుడికి వేసి ఎన్నుకోవాలి.. ఇందులో ప్రజలు హడావుడి పడవద్దని ,గడివిడ కావద్దని ఆలోచించి ఓటు వేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుములలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడారు. మాయమాటలతో కాంగ్రెస్ వాళ్ల వస్తున్నారని, వాళ్లని నమ్మి మోసపోవద్దని కోరారు. ఇక్కడ బీఆర్ఎఫ్ అభ్యర్థి నోముల భగత్ కుమార్ విద్యావంతుడని ఎల్ఎల్‌బీ చేశాడని తెలిపారు. నియోజవర్గ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ,ఇలాంటి వారిని గెలిపించుకొని అసెంబ్లీకి పంపాలని కోరారు. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన జానారెడ్డి రోడ్డు తప్ప నియోజవర్గ అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. ఆయన హయాంలో కానీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సాధించుకున్నామని గుర్తు చేశారు. 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా పెంచుకున్నామని, నియోజకవర్గంలో పంట భూముల

▸ మిగతా 5లో...



## పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతుల కల్పన

- పోలింగ్ రోజు విద్యుత్, రవాణా సౌకర్యం కల్పించాలి
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల రోజు నిరంతర విద్యుత్ అలాగే ఓటింగ్ సామగ్రి తో పాటు పోలింగ్ నిర్వహణ సిబ్బందిని కేంద్రాలకు చేర్చేందుకు రవాణా సదుపాయం తప్పక ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్ , ఆర్టీసీ, రవాణా శాఖల ద్వారా చేపట్టే సదుపాయాలపై అదనపు కలెక్టర్ సి.హెచ్. ప్రియాంకతో కలిసిసంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హుజూర్‌నగర్ 29 రూట్లు, కోడాడకు

▸ మిగతా 7లో...



## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలా ఆర్నెళ్లకో సీఎం మారడం ఖాయం

- కేసీఆర్‌ను ఓడించడానికి ఇతర రాష్ట్రాల నుండి గంగిరెద్దుల్లా వస్తున్నారు
- కోమటి బ్రదర్స్‌కు డబ్బు పిచ్చి పట్టింది
- మంత్రి కల్వకుంట్ల తారకరామారావు
- చిట్యాలలో రోడ్‌షో

▸ వివరాలు మెయిన్‌లో..



## అవకాశవాద రాజకీయాలకు తావివ్వొద్దు

- సీపీఐ(ఎం) మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

జెండాలు, కండువాలను మార్చి, డబ్బు ప్రలోభాలతో ప్రజలను మోసం చేసేందుకు వచ్చే అవకాశవాద నాయకులను ఓడించి పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ అండగా ఉండే తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని సీపీఐ(ఎం) మునుగోడు నియోజకవర్గ అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని కల్వకుంట్లలో ప్రచారాన్ని ప్రారంభించి కొంపెల్లి, చీకటి మామిడి, చోల్లేడు, దుబ్బ కాల్వ, మునుగోడులో ప్రచారాన్ని నిర్వహిస్తూ మాట్లాడారు. ప్రలోభాలతో ప్రజలను మోసం చేసే అభ్యర్థులు కావాలా? పేద ప్రజల కోసం ప్రశ్నించే ఎర్రజెండా నాయకులు కావాలనో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పరికరాలను, విత్తనాలను అందించకుండా రైతుబంధు పథకాన్ని అడ్డం పెట్టుకొని రైతులను మోసం చేస్తున్నదన్నారు. గత పది సంవత్సరాల నుండి కేంద్ర రాష్ట్రాలను పాలిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ ఎన్నికల ముందు

▸ మిగతా 7లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
నల్లగొండ
బుధవారం నవంబర్ 15, 2023 www.navatelangana.com


## సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

**వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి**

**నవతెలంగాణ-నార్కట్‌పల్లి**



రానున్న ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) నకిరేకల్ అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులుని గెలిపించాలని వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోటు శాసనసభ కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములు ధరిని పేరుతో రైతుల కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి సొంత ఇల్లు లేవు ఇంటి జాగా ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని మాయమాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పటికైనా సిపి( ఐ) ఎం అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపించగలరని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ దండు రవి, నన్నే సాహెబ్, నాగరాజు పాల్గొన్నారు.

# రెండవ విడత ర్యాండ మైజేషన్ పూర్తి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మంగళ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులను(పిఓ), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను(ఏపిఓ), ఇతర పోలింగ్ అధికారులు (ఓపిఓ) బృందాలను రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించారు. ఈప్రక్రియను సాధ్రణ ఎన్నికల పరిశీలకులు కె.బాల సుబ్రహ్మణ్యం, అర్.కన్నన్, అవినాష్ చంపావత్‌ల సమక్షంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ . జిల్లాలో విధులు కేటాయించిన సిబ్బంది ఆయా నియోజకవర్గాల్లో పనిచేస్తూ, నివాసం ఏర్పాటు చేసుకున్న, ఓటు హక్కు కలిగి ఉన్న వారికి వేరే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్, ఎన్నికల సాధారణ పరిశీలకులుఅర్. కన్నన్, అవినాష్ చంపావత్,కె. బాలసుబ్రమణ్యం, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే అభ్యర్థులను గెలిపించండి



**సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం**

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ పట్టణంలో దారుషాఫా కాలనీ, అర్జాలబావిలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పట్టణంలో ప్రధాన రెండు రహదారులు వెడల్పు చేసి వేలాదిమంది ఉపాధిని పోగొట్టి అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కోసం రైతు నాయకుడిగా నిరంతరం పోరాటాలు చేస్తున్న ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యరాలు తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, మారగోని నగేష్, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, పాలది కార్తీక్, కాసర్ల గౌతంరెడ్డి, కర్నాటి శ్రీరంగం, రేఖల సుగుణమ్మ,సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**నవతెలంగాణ-పెద్దవూర**

నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల కేంద్రం ఉన్న బాలుర ఆశ్రమ పాఠశాల, చలకుర్తి గిరిజన బాలుర వసతి గృహాలను నల్గొండ డిటిడిఓ లక్ష్మారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలుర ఆశ్రమ పాఠశాలలోని తరగతి గదులు, లైబ్రరీ, వంటగది, డైనింగ్ హాల్, ఆటస్థలం, భోజన పదార్థాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. టైం ప్రకారం విద్యార్థులందరికీ పౌష్టికాహారం అందించాలన్నారు. విద్యార్థులందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధవహించాలని తెలిపారు. ఈయన వెంట వార్డెన్లు బాలకృష్ణ, శ్రీనివాస్, రమేష్, ప్రిన్సిపాల్ బాలాజీ నాయక్ ఉన్నారు.





## లచ్చిరెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శ

**నవతెలంగాణ-పెద్దవూర**

పెద్దవూర మండలం చలకుర్తి గ్రామానికి చెందిన సల్ల లచ్చిరెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. మంగళవారం పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఆదివాసి వైస్ చైర్మన్ రామావత్ శంకర్ నాయక్,పార్టీవ దేహాన్ని పరిశీలించి పూల మాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బై కానీ లక్ష్మయ్య ,వారి వెంట గ్రామ సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి గారు, ఎంపిటిసి గోదాల నారాయణరెడ్డి గారు,ఉప సర్పంచ్ శంకర్ గారు, వార్డ్ మెంబర్ విష్ణువర్ధన్ రెడ్డి,వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ అధ్యక్షుడు మాలే భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## 'హామీలన్నీ నెరవేర్చేది కాంగ్రెస్సే'

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీనేనని జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్, ఏఐసిఎఫ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రేకల భద్రాద్రి అన్నారు. నల్గొండ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం నల్గొండ పట్టణం 5వ వార్డు దుర్గా కాలనీలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను క్రిస్టియన్ మైనార్టీలకు అందజేశారు. నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి ని అత్యధిక మెజార్టీతో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండి అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి చేయి గుర్తుకు ఓటు వేసి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## 'నిరుద్యోగులను మోసం చేసిన వారిని సాగనంపుదాం'

**నవతెలంగాణ-హాలియా**



నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించని రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు అతి దగ్గరలో ఉన్నాయని, ఉస్మానియా యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్, నిరుద్యోగ జేఏసీ నాయకుడు పేర్ల బాలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన నిరుద్యోగ యువత ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరె మాట్లాడారు. విద్యార్థుల త్యాగాల మీద ఏర్పడ్డ రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించకుండా తెలంగాణ రాష్ట్ర యువత ఆశయాలను పూర్తిగా విస్మరించిందని అన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ అభ్యర్థులని చిత్తుచిత్తుగా ఓడించాల్సిన అవసరం నిరుద్యోగ యువత పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టే రమేష్ యాదవ్ రమావత్ నరేష్ నాయక్. దా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కోటి, చింతల నాగరాజు, తక్కలపల్లి కొండల్, గోపి, శంకర్ పాల్గొన్నారు.

## క్రికెట్‌లో మెరిసిన ఆణిముత్యం

**వన్‌డే క్రికెట్ పోటీలకు ఎంపికైన స్రవంతి**

**నవతెలంగాణ-పెద్దవూర**



కృషి, పట్టుదల ఉంటే అన్ని రంగాల్లో రాణించవచ్చని, పేదరికం అడ్డు రాదనీ బొడ్డుపల్లి స్రవంతి నిరూపించింది. నల్లగొండ జిల్లా, పెద్దవూర మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి శ్రీనివాస్, బాలమణి దంపతుల రెండవ కూతురు స్రవంతి. క్రికెట్ బ్యాటింగ్‌తో పాటూ బౌలింగ్ అత్యంత వేగంగా (110 కి/గం) వేయగలదు. దీంతో విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో కోచ్‌లు బౌలింగ్ విభాగంలో స్రవంతిని ఎంపిక చేశారు. అనంతరం స్రవంతి అండర్-15 స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 17నుండి 27 వరకు వడోదర, బరోడా, మరియు డెహ్రాడూన్ లో జరిగే అండర్ 15 క్రికెట్ వన్డే టోర్నమెంట్‌లో ఆడానున్నారు. తాను ఇంకా బాగా కష్టపడి ఇండియా టీంలో సెలక్ట్ అయ్యేలా తన ప్రతిభను మెరుగుపర్చుకుంటానని అయితే తన కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో దాతలు ఎవరైనా సాయం అందించాలని స్రవంతి కోరింది.

## రేపటి నుండి ఓపెన్ టెన్త్, ఇంటర్ స్పెషల్ అడ్మిషన్లు

**నవతెలంగాన-త్రిపురారం**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధ్వర్యంలో కనీస అర్హత ఉన్న వారు ఓపెన్ టెన్త్, టెన్త్ పాసైన వారు ఓపెన్ ఇంటర్ ఒకే ఏడాదిలో పూర్తి చేసే అవకాశం కల్పిస్తుందని ఓపెన్ స్కూల్ చెన్నైపాలెం ఉన్నత పాఠశాల కోఆర్డినేటర్ ఉమ్మడి సైదిరెడ్డి, సహాయకో ఆర్డినేటర్ మాలోత్ దశరథ్ నాయక్ తెలిపారు. మంగళవారం విలేఖర్లతో మాట్లాడుతూ స్పెషల్ అడ్మిషన్‌లు ఈనెల 16 నుండి 30 వరకు ఉంటుందని అర్హత అవకాశం వున్న వారు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకోని దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పదవ తరగతి అడ్మిషన్లు కోసం రికార్డ్ షీటు, కులదృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు ఇవ్వలని, ఇంటర్ అడ్మిషన్లు కోసం టెన్త్ పాస్ మెమో, టీసీ, కుల దృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్, ఫొటోస్ అందించాలని కోరారు. వివరాలకు 9849573645, 8555917912 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## జయవీర్ రెడ్డి గెలవాలని పాదయాత్ర

**నవతెలంగాణ-పెద్దవూర**

కాంగ్రెస్ పార్టీ నాగార్జున సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవిర్ రెడ్డి గెలవాలంటూ కొత్తలూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తలూరు నుంచి పెద్దవూర మండలం లింగంపల్లి పెద్దమ్మ తల్లి దేవాలయం వరకు పాదయాత్ర చేపట్టారు. జయవిర్ రెడ్డి గెలుపునకు పెద్దమ్మ తల్లీ ఆశీస్సులు అందాలని ఈ పాదయాత్ర చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పాదయాత్రకు లింగం పల్లిలో మాజీ జెడ్పి వైస్ ఛైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, కొత్తలూరు సర్పంచ్ నులక రమణారెడ్డి, కార్తీక్ రెడ్డి, కొట్టె రమేష్ స్వాగతం పలికారు.

## వీరేశంను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**



నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపును కాంక్షిస్తూ చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంపాల వెంకన్న, రాధారపు వెంకన్న, పోషబోయిన నరసింహ, రావుల దామోదర్, జిట్ట రమేష్, రావుల మల్లారెడ్డి, రావుల రాంరెడ్డి , రావుల భాస్కర్ రెడ్డి, బొంబాయి మల్లారెడ్డి, ఎస్కే షరీఫ్, కర్రె మల్లయ్య, వడ్డగోని వెంకన్న పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ పథకాలు

**నవతెలంగాణ-కొండమల్లేపల్లి**



కాంగ్రెస్ పార్టీ తోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో వారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి మేనిఫెస్టో పథకాలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న ఎన్నికల ముందు ప్రజలకు హామీలను నెరవేర్చలేదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. నేనావత్ బాలునాయక్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. వీరి వెంట వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊటుకూరి వేమన్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, ఎంపీటీసీ జగన్ నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్, ఉపసర్పంచ్ మంగ్య నాయక్, లాలూ నాయక్ ,బొడిగె శంకర్ గౌడ , సుధాకర్,వి. బక్కలయ్య ఖైసర్ ఖాన్ ,గంటా శ్రీను ,ఎండి ఖదీర్, వెంకట్ రెడ్డి ,సేవా నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | నవంబర్15, 2023 | www.navatelangana.com

# రాజకీయ దోపిడీ దొంగలను తరిమికొట్టాలి

- బీఎస్పీ సూర్యాపేట అభ్యర్థి జానయ్యయాదవ్

**నవతెలంగాణ-చివ్వెంల**

రాజకీయ దోపిడీ దొంగలను తరిమికొట్టాలని, ఎదిరించే వారు లేకపోతే బెదిరించే వారిదే రాజ్యం అవుతుందని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్ అన్నారు.చివ్వెంల మండలంలోని వివిధ తండాలలో,గ్రామాలలో మంగళవారం జానయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి తండాలో, గ్రామాలలో జానయ్య యాదవ్‌కు మహిళలు పెద్దఎత్తున స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత్‌చారి ప్రాణ త్యాగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అతనితల్లికి కనీస గౌరవం ఇవ్వలేదని బీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు.తెలంగాణ ద్రోహులు రాజకీయలబ్ధి పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు గెలిపించారని ఈసారి స్థానికుడైన తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. తండాలలో, గ్రామంలోని పలువురు గ్రామ పెద్దలను శాలువాతో సన్మానించి, ఓటు వేయాలని కోరారు.



**బీఎస్పీలో చేరికలు**

బీఆర్ఎస్,కాంగ్రెస్, బీజేపీలకు రాజీనామా చేసి బీఎస్పీలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ సమక్షంలో చేరారు.ప్రచార కార్యక్రమంలో బోడపట్ల శ్రీను, మాజీ ఎంపీటీసీ గడ్డం సైదులు, సుంకరబోయిన రాజు, దేశబోయిన సురేష్, చింతకాయల జానయ్య,ధరావత్ శంకర్, బానోతు లింగ, శివ, కిరణ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'బీఆర్ఎస్‌ను గెలిపించాలి'

**నవతెలంగాణ-తిరుమలగిరి**

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌తో సమగ్ర అభివృద్ధి జరిగిందని, దళిత బంధు లబ్దిదారులకు న్యాయం జరిగిందన్నారు. మరోసారి ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కౌన్సిలర్ పతే పురం సరిత, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కందుకూరి బాబు, మద్దెల ప్రభుదాస్, గంట యాకూబ్, కందుకూరి రమేష్, వీరేష్, సోమేశ్, నరేష్, పరశురాములు, జి రమేష్, వి నరేష్, సుకన్య, సంతోష, అపరంజమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.





# శానంపూడి సైదిరెడ్డి గెలవాలని కోరుతూ ముత్యాలమ్మ గుడిలో పూజలు

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపును కోరుతూ స్థానిక ముత్యాలమ్మగుడిలో బీఆర్ఎస్ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి 15వ వార్డు కౌన్సిలర్ కోట నర్సింహారావు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో పాటు హుజూర్‌నగర్ పట్టణంలో అన్ని వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన శానంపూడి సైదిరెడ్డిని రెండోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సోమగాను ప్రదీప్, కోలపూడి శ్రీనాథ్,ఎస్‌కె.రెహమా పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సైదిరెడ్డి సమక్షంలో మఠంపల్లి మండలం రఘునాథపాలెం నుండి కాంగ్రెస్‌కు చెందిన వేములయ్య, పలువురు గిరిజనులు బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరికీ సమాన ప్రాధాన్యత ఉంటుందన్నారు.

# ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయం

- డీఎస్పీ నాగభూషణం

**నవతెలంగాణ-సూర్యాపేట**

ప్రజల సౌకర్యార్థం ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని డీఎస్పీ పి.నాగభూషణం అన్నారు.వాకర్స్ క్లబ్ జమ్మిగడ్డ ఆధ్వర్యంలో హెల్త్ పై సౌజ్యన్యంతో మంగళవారం స్థానిక జమ్మిగడ్డలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఒత్తిడి తో కూడుకున్న జీవితంలో చిన్నతనం నుండే సుగర్, బీపీలకు గురవుతున్నారని పేర్కొన్నారు.సరైన ఆహారం తీసుకోక పోవడం, క్రమం తప్పకుండా వ్యాయమం చేయక పోవడం వల్ల ఆనారోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు.170 మంది జమ్మిగడ్డ సభ్యులకు ఉచిత ంగా బీపీ,షుగర్ పరీక్షలు నిర్వహించిన హెల్త్ పై మల్టీపర్పస్ హాస్పిటల్ యాజమాన్యానికి ఆయన అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెల్త్‌పై హాస్పిటల్ నిర్వాహకులు మతకాల చలపతిరావు, వాకర్స్ క్లబ్ సభ్యులు రేపాల శ్రీనివాస్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, అంకటి వెంకన్న, సోమ్లానాయక్, జానినాయక్, మురళి,అక్కినపల్లి రాము, ఉదయ్, మామిడి వెంకన్న, సైదయ్య ,కోట గోపి, పిన్నని శోభన్ బాబు,వీరన్న, శ్రీనివాస రెడ్డి,సైదులు, మన్సూర్,గుడిపూడి నాగరాజు,,ఉత్తేజ్ కుమార్,అరవింద్, టీ. రామయ్య,నర్సయ్య లతో పాటు మహిళా సభ్యురాళ్ల పాల్గొన్నారు.



# 'శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం'

**నవతెలంగాణ-పాలకవీడు**

శానంపూడి సైదిరెడ్డిని హుజూర్నగర్ ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించుకోవాలని బీఆర్ఎస్ మండల నాయకత్వం ప్రజలను కోరింది. మంగళవారం జాన్ పహాడ్ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దిష్టిపాటి అంజిరెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం ఆ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ, గతంలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి అప్పిరెడ్డి,మండలఉపాధ్యక్షుడు తాటికొండ వెంకట్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు మమత పాల్గొన్నారు.



# కీర్తి నర్సయ్య మృతి బాధాకరం

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

కీర్తి నర్సయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ సూర్యాపేట అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని చీదేళ్ళ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అద్యక్షుడు కీర్తి యలమంచయ్య తండ్రి కీర్తి నర్సయ్య అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందగా మంగళవారం వారి స్వగృహానికి విచ్చేసి మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌ండ్డి,పార్టీ గ్రామ అధ్యక్షుడు కీర్తి వెంకటరాజు, నాయకులు మండాది నగేష్, చెన్ను శ్రీనివాసరెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు, నల్లపు శ్రీను, రణపంగ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రత్యేక బీమా పాలసీ శిబిరం

**నవతెలంగాణ-అర్వపల్లి**

మండలకేంద్రంలో ఈనెల 15న పోస్టాఫీస్ ద్వారా టాటా,బజాజ్ ప్రమాద బీమా పాలసీలు (గ్రూప్ యాక్సిడెంట్ గాడ్ పాలసీలు) తక్కువ ప్రీమియంతో సంవత్సర కాలానికి అందించబడుతుందని గౌని సురేష్ బుధవారం అన్నారు.పోస్టాఫీస్ ద్వారా రూ.399తో రూ.10 లక్షలు, రూ.795తో టాటా బజాజ్ ప్రమాదబీమా పాలసీలు కంపెనీల రూ.10 లక్షల బీమా అందించనున్నట్టు తెలిపారు.ఈ పాలసీలను తీసుకోవాలనుకునే వారు ఆధారుకార్డుతో పోస్టాఫీస్‌కు రావాలని,శిబిరం ఉదయం 7గంటల నుండి ప్రారంభించ ~నున్నట్టు పేర్కొన్నారు.ఆయన వెంట సీహెచ్.రవి, ఆంజనేయులు, ఎస్.మహేష్, జి.సురేష్ ఉన్నారు.

# గ్యారంటీ లేని కాంగ్రెస్‌ను ఓడించాలి

- వైస్ఎంపీపీ జి.పరమేశ్

**నవతెలంగాణ-నూతనకల్**



నియోజకవర్గంలో గ్యారంటీ లేని కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని వైస్ఎంపీపీ జెక్కి పరమేష్ మంగళవారం ఒక ప్రకటనలో ఓటర్లను కోరారు.పార్టీ 68 సంవత్సరాలు పరిపాలించినప్పటికీ చేయని అభివృద్ధి ఇప్పుడెలా సాధ్యమైతుందని ప్రశ్నించారు.అమలకు సాధ్యం కానీ ఆరు గ్యారంటీపథకాలను అమలు చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం హాస్యాస్పదమని ఆరోపించారు.ఆ పార్టీ అధికారంలోకొస్తే ఆర్నెండ్లకోసారి ముఖ్యమంత్రి మారడం ఖాయమన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమపథకాలను అమలు చేసి బంగారు తెలంగాణగా మార్చారన్నారు.బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్‌కు ఓటు వేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని కోరారు.

# కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభం

**నవతెలంగాణ-అర్వపల్లి**

మండలకేంద్రంలో కాంగ్రెస్ మండల కార్యాలయాన్ని మంగళవారం ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందచార్యులు, పార్టీ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ ప్రారంభించారు.అనంతరం నాయకుల ఆధ్వర్యంలో రామన్నగూడెం సర్పంచ్ రమావత్ పీరమ్మ, కోమటిపల్లి సర్పంచ్ జాల నర్సయ్య, సూర్య నాయక్‌తండా సర్పంచ్ రవీందర్‌నాయక్, వల్లాల ఖాజా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు.వారికి సామేల్, యోగానంద చార్యులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, బ్లాక్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపాకసత్యం, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, యువజన కాంగ్రెస్ నియోజకవర్గఅధ్యక్షులు వేర్పులరమేష్, మండలయూత్ అధ్యక్షులు శిగనసీర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండలప్రధానకార్యదర్శి అక్కెనపల్లి నవీన్, గంటజయంత్,సోషల్ మీడియా మండలకోఆర్డినేటర్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరికలు

**నవతెలంగాణ-నూతనకల్**

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంకెపెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న సమక్షంలో భారీ సంఖ్యలో మంగళవారం చేరారు. నూతనంగా చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఎన్నికల మ్యానిఫెస్టోను అమలు చేయని బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి దేశాన్ని రక్షించిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేసిన కాంగ్రెస్‌లో చేరుతున్నామని తెలిపారు.రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ విజయం కోసం ప్రతిఒక్కరమూ కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెంకృష్ణారెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు మహేశ్వరం చంద్రకళ నాయ కులు తొనుకునూరి సైదులుగౌడ్, జటంగి గణేష్, పన్నాల మల్లారెడ్డి, మేడేపలి అశోక్, దరిపల్లి వీరన్న, ఎస్‌కె.ఫజ్జివుల్లా, బిక్కుమల్ల మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# ఇద్దరు నాయకులు నామినేషన్ల ఉపసంహరణ

**తుంగతుర్తి :**తుంగతుర్తి అసెంబ్లీ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన గుడిపాటి నర్సయ్య,ఇటికాల చిరంజీవి ఇద్దరు మంగళవారం తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి తెలిపారు. నామినేషన్లు ఉపసంహరించుకున్న గుడిపాటి నర్సయ్య తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా, టీపీసీసీ సభ్యుడిగా ఉన్నారు.,ఇటికాల చిరంజీవి సైతం కాంగ్రెస్ సభ్యునిగా కొనసాగుతున్నారు.నేటి వరకు ఇంకా 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.

# బీఆర్ఎస్ దుకాణం బంద్

● విస్తృత ప్రచారంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మాడుగులపల్లి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ దుకాణం బంద్‌కానుందని సీపీఐ(ఎం) మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పాములపాడు పోరెడ్డిగూడెం, చిరుమర్తి, ఆగా మోత్కూర్ గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ



బీఆర్ఎస్ ప్రభుత్వ తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు.వాళ్లు ఎన్నికల్లో మళ్ళీ డబ్బు ఇచ్చి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని,అందుకనే డబ్బులు ఇచ్చి అయిన ఇవాళ మోసం చేసి అధికారంలోకి రావాలని చూస్తున్నారని తనపై నమ్మకముంచి సుత్తి కొడవలి గుర్తుపై ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే ప్రతిరోజు కూడా నేను ప్రజా సమస్యలపై మాట్లాడి ప్రభుత్వం మెడలు వంచైనా సరే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

**ఐద్వా రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రమా మాట్లాడుతూ..**

బీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి తరపున పోటీ చేసేవారు జనాలకు డబ్బులు ఇస్తే ఓటు వేస్తారు అనే భ్రమలో ఉన్నారని, పోరాటమే మార్గమని పోరాటం తప్ప వేరే మార్గం లేదని నమ్మిన ఏకైక నాయకుడు సీపీఐ(ఎం) బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థుల జూలకంటి రంగన్న అని, జనాల కోసం పోరాడే వాళ్ళు కావాలా జనాలకు మాయమాటలు చెప్పేవాళ్ళు కావాలా అని, భాస్కర్ రావుకు బీఎల్ఆర్‌కు సాదినేని శ్రీనివాసరావు ఏమి తెలుసని ఎద్దేవా చేశారు. మన జూలకంటి రంగన్న రైతుల కోసం కార్మిక, ఘర్షకుల కోసం పోరాటం చేసినవాడని వారి హక్కుల కోసమే ప్రభుత్వంతో కొట్లాడిన వాడని కాబట్టి మీ పదిహేను ఇరవై రోజులపాటు సీపీఐ(ఎం) కార్యకర్తలు సానిభూతపరులు, ప్రజలు అందరూ కూడా పార్టీలకతీతంగా చైతన్యవంతంగా ఆలోచన చేసి జూలకంటి రంగన్నకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## బీర్ల అనిత ప్రచారం

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్యకు మద్దతుగా ఆయన సతీమణి బీర్ల అనిత మండలంలోని చీకటి మామిడి గ్రామంలో ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి మహిళలకు బొట్టు పెడుతూ చేతి గుర్తు మీద ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామలింగంపల్లి సర్పంచ్, కళ్,హాజీపురం సర్పంచ్ కవిత, మహిళా అధ్యక్షురాలు సునీత, భవాని,మాజీ పీఏసిఎస్ చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి మర్యాల మాజీ సర్పంచ్ చీర సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకురాలు కట్ట రాజు భవాని గౌడ్, తదితరులు పాల్గొన్నారు.





## దైవచింతనతో మానసిక ప్రశాంతత

● బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి

దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలం దేన్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని గాసిరాం తండాలో ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆంజనేయ స్వామి అనుగ్రహం పొందాలని కోరారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రమావత్ కొండల్ ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుకను గెలిపించండి

● సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం)ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని చెరువు అన్నారం, గార్లబాయిగూడెం, కురుమర్తి ,అక్కలాయగూడెం, పందనపల్లి, మునుకుంట్ల, వరడ ,నారగూడెం, పందన పల్లి, కలిమేర, ఈదులూరు గ్రామాలలో సిపిఎం అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం చట్టసభల్లో సామాన్యుని గొంతును అసెంబ్లీలో వినిపించేందుకు పోరాటాల వారసత్వం కలిగి ఉన్న బొజ్జ చిన్న వెంకులు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో తాగు, సాగునీరు, సబ్ స్టేషన్ లు, విద్యాసంస్థలు రహదారులు ప్రభుత్వ కార్యాలయాలు నాటి ఎమ్మెల్యే నర్ర రాఘవరెడ్డి హయాంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాటి అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో గత 15 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ నర్రా రాఘవరెడ్డి వారసుడిగా ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తెలిపారు.



విద్యార్థి దశ నుండి అనేక ఉద్యమాలు చేసి సర్పంచ్ గా, సింగిల్విండో చైర్మన్ గా పనిచేశానని తెలిపారు.ఈనెల 30న జరిగే ఎన్నికలలో సిపిఎం పార్టీ గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, మల్లంమహేష్, సిపిఎం నాయకులు లకపాక రాజు ,చిలుముల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, మురారి మోహన్, జాల రమేష్, ఊట్కూరు యాదయ్య, ఊట్కూరు సుజాత శ్రీను, దుపెల్లి నాగయ్య ,కొండూరు సత్తయ్య ,కట్టబక్కయ్య ,గంట వెంకన్న, చిలుముల కృష్ణయ్య, గద్దపాటి సుధాకర్, నంద్యాల రాం రెడ్డి ,చిలుముల హేమంతయ్య ,కంచర్ల సాగర్ రెడ్డి ,వంగూరు మల్లయ్య ,చింత సైదులు, వెంకన్న, చినబోయిన శంకర్, నర్సింగ్ శేఖర్, యాదయ్య, అంజయ్య ,ఎల్లయ్య ,మారయ్య ,నరహరి, రవీందర్, సైదులు, రాములు ,యాదయ్య, ఇస్తారి, నరసింహ పాల్గొన్నారు.

మూసీ ప్రక్షాళన చేసి రైతాంగానికి ..

# స్వచ్ఛమైన గోదావరి జలాల కోసం పోరాటం చేస్తా

● సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి కొండమడుగు నర్సింహా

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సీపీఐ(ఎం)కు అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే మూసీ జల కాలుష్యాన్ని ప్రక్షాళన చేసి స్వచ్ఛమైన గోదావరి



జలాల కోసం పోరాటం చేస్తానని సీపీఐ(ఎం) భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. మంగళవారం మండలంలోని అంతమ్మగూడెం, ధోతిగూడెం, భీమనపల్లి, హైదర్పూర్, మెహర్ నగర్, జలాల్ పురం, జగత్ పెల్లి, పెద్దగూడెం,పిలాయిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండల వ్యాప్తంగా మూసీ జల కాలుష్యంతో రైతులు కష్టపడి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, జల కాలుష్యంతో దిగుబడి తగ్గి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పండించిన పంట మార్కెట్ కు తీసుకు వెళితే గ్రేడింగ్ రూపంలో రైస్ మిల్లర్లు మోసం చేస్తున్నారన్నారు. నమామిగంగా తరహాలో మూసి ప్రక్షాళనకు నిధులు కేటాయించాలని పోచంపల్లి, వలిగొండ మండలాల రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం నిరంతరం పోరాటం చేసే సీపీఐ(ఎం) నాయకులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, విష్ణు, మధు, మండల పట్టణ సభ్యులు బిక్షపతి, సతయ్యా జగన్ లక్ష్మయ్య, , లాలయ జంగయ్య, జనార్దన్ పాండు రంగా రెడ్డి , అలి పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా మునుగోడు గడ్డ

● బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చండూరు

అభివృద్ధికి చిరునామా మునుగోడు గడ్డ అని మునుగోడు బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం నేర్మట, జోగుగూడెం, ధోని పాముల తుమ్మలపల్లి తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డికి బోనాలతో, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామానికి సంబంధించిన సమస్యలు నివృత్తి చేసుకుంటూ, పరిష్కారం దిశగా 90% పనులు పూర్తి చేశామని, రోడ్లు కమ్యూనిటీ హాలు అవసరం ఉన్నచోట మరమ్మత్తులు, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి కార్యక్రమాలతో పాటు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను కూడా అత్యధికంగా పంపిణీ చేశామని, ప్రతి ఒక్కరికి జవాబుదారి తరంగా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామని ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మరొకసారి కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీని దీవించి, ఆదరించి కారు గుర్తుకు ఓటెయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చండూర్ ఎంపీపీ పల్లె కళ్యాణి,జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, గుర్రం వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు పాటల వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న,ఎత్తపు మధుసూదన్ రావు, అనిల్ రావు, సర్పంచులు, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

● కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-చింతపల్లి

ఒక్కసారి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండలంలోని మాల్ గోడుకొండ్ల పోలేపల్లి రాంనగర్, మదనాపురం రోటిగడ్డ తండా, చెవుల తండా, చాకలి శేరిపల్లి, తక్కలపల్లి ఉమ్మాపురం, గొల్లపల్లి, ప్రశాంతి పురి తండా, కురుమేడి గేటు మరియు కురుమేడులలో కాంగ్రెస్ మరియు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి దేంగా పనిచేస్తుందని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఎలాంటి స్కీములు గాని స్కీములు గాని జరగలేదని దేవరకొండ మొదటగా అభివృద్ధి చెందిందంటే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందిందని వారు అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ నాయకులు దందాలతో సెటిల్మెంట్ లతో అభివృద్ధి చెందుతున్నారని



వారన్నారు. ఇంద్రమ్మ ఇల్లు లేని గ్రామం లేదని ఎక్కడ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని ఎక్కడ మూడు ఎకరాల భూ పంపిణీ జరగలేదని వారు అన్నారు. బి ఆర్ఎస్ నాయకులు ధన బలంతో చెలరేగిపోతున్నారని తప్పనిసరిగా దేవరకొండ ఖిలాపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని వారు అన్నారు. చాకలిసేరి పెల్లి గ్రామం మరియు మదనాపురం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు మరియు బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరి గెలుపే దిశగాపని చేస్తామని వారు అన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించాలి

- లౌకికవాదాన్ని కాపాడేది కమ్యూనిస్టులే
- సెమినార్‌లో మాజీ ఎమ్మెల్యే గఫూర్
- సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి

**నవతెలంగాణ-మిర్యాలగూడ**




ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు లౌకిక వాదాన్ని కాపాడేది కమ్యూనిస్టులేనని మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ అన్నారు. అవాజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక కరీంఫంక్షన్ హాల్‌లో ప్రస్తుత రాజకీయాలు అసెంబ్లీ ఎన్నికలు మన కర్తవ్యం అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని ఆరోపించారు. కేసీఆర్ బీజేపీతో లోపాయి కారికంగా ఒప్పందం చేసుకోవడం వల్లనే వామపక్షాలతో దూరమయ్యాడని, కాంగ్రెస్‌తో సీట్ల విషయంలో జాప్యం చేయడం వల్లనే సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించి అసెంబ్లీకి పంపించితే అసెంబ్లీలో ముందు సీట్లో కూర్చుంటానని ప్రజా సమస్యలపై ప్రభుత్వంను నిలదీసే అవకాశం ఉంటుందన్నారు. నియోజవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. ఇతర పార్టీల నాయకులను గెలిపిస్తే చివరి సీట్లలో కూర్చుంటారని వాళ్లు పైరావీలు, అక్రమాలు అవినీతిలకు పాల్పడడమే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం దొరకద అన్నారు. ముస్లింల సంక్షేమంతో పాటూ వారి అభివృద్ధికి పాటుపడతారన్నారు. స్మశాన వాటిక ప్రహరి గోడ నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు చాంద్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఫ్తి ఇమ్రాన్, రఫీఉద్దీన్, సీనియర్ జర్నలిస్ట్ ఖాజా హామీదోద్దీన్, ముఫ్తి ఉమర్, హాఫిజ్ రఫీ, ఆర్షద్, సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, డా.మల్లు గౌతమ్ రెడ్డి అవాజ్ నాయకులు వదూద్, సమద్, జహంగీర్, కరీం, అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

- బీఆర్‌ఎస్ తుంగతుర్తి అభ్యర్థి గాదరికిశోర్‌కుమార్

**నవతెలంగాణ-మద్దిరాల**

మద్దిరాల నూతన మండలం ఏర్పాటు చేసి అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని.. నాకు అండగా ఉండి ఆశీర్వ దించాలని బీఆర్ఎస్ తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలపరిధిలోని చిన్ననెమిల, గుట్టకాడితండా, మామిళ్ళమడవ, తూర్పు తండా, పీర్యాతండా, జీ.కొత్తపల్లి, ముకుం దాపురం, మద్దిరాల గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గాదరి మాట్లాడుతూ నూతన మండలంతో పాటు గిరిజన ప్రాంతాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. నియోజకవర్గంలో సాగు నీటితో పాటు తాగునీరు, ఆసరాపెన్షన్లు, కల్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఘనత కేసీఆర్‌దేనన్నారు.సంక్షేమ పథకాలన్ని కొనసాగాలంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఎస్ఏ రజాక్ ,జెడ్పీటీసీ కన్నాసురాంభవీరన్నగౌడ్, సర్పం చుల ఫోరం మండల అధ్యక్షులు కుందూరు



విష్ణువర్ధన్‌రెడ్డి వైస్ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, నాయకులు మల్లు కపోతంరెడ్డి,సర్పంచులు గౌతమి,రాజు, కోమలి, భూక్యాలక్ష్మీవీరన్న, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, ఎస్ఏ ఇంతియాజ్,కాతున్ రజాక్ పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

- కాంగ్రెస్ కోదాడ అభ్యర్థి పద్మావతిరెడ్డి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని ఆ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి అన్నారు.మంగళవారం అఅనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామములో శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచార కార్యక్రమాన్ని నిర్వ హించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహి ంచారు. గొండ్రియాల, కొత్తగూడెం, శాంతినగర్ ,కిష్టాపురం, పాలారం తండా ,చను పల్లి గ్రామాలలో పద్మావతి రెడ్డికి ప్రజలు నీరాజనం పట్టారు. మీ ఇంటి ఆడబిడ్డగా అసెంబ్లీకి పంపించి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎర్నేని వెంకటరత్నంబాబు, ముత్తవరపు పాండురంగారావు, అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ ఉమా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి,బాబునాయక్,బుర్ర నర్సిరెడ్డి ఈదుల కృష్ణయ్య ప్రమీల,రామారావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌పాలనతోనే అభివృద్ధి

**నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్**

రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనతోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దుండిగల నారాయణ తన అనుచరులతో కలిసి స్థానికంగా ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన ఆరు హామీలను అధికారంలోకి రాగానే తప్పక అమలుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, నాయకులు గెల్లిరవి, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, మహేష్‌గౌడ్, భాస్కర్ ,ముక్కంటి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కారుగుర్తుకు ఓటేసి గెలిపించండి

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్లశేఖర్‌రెడ్డి

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని బస్వాపూర్ , ముత్తిరెడ్డి



గూడెం, గంగసానిపల్లి , వడాయ్ గూడెం, కునూర్, చందుపట్ల, చీమలకొండూరు, ముస్త్యాల పల్లి, వీరవెల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 గంటలు కరెంట్, రైతుబంధు, రైతు బీమా ఇస్తూ రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందన్నారు. రైతుల పట్ల చిత్త శుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ అని 24 గంటలు వద్దు 3 గంటల కరెంటు ఇస్తే చాలు అన్న పార్టీకి ఈ ఎన్నికల్లో డిపాజిట్లు గల్లంతు అవ్వాలని, అందుకు ఈ నెల 30న జరగబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లువేసి మళ్లీ 3వ సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను చూడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సూబ్బూర్ బీరు మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్లు రాంపల్లి నగేష్ నగేష్, కస్తూరి మంజుల శ్రీశైలం, మాకోల్ సత్యం యాదవ్, గుండు మనీష్ కుమార్ గౌడ్, అంకర్ల మురళీకృష్ణ, చిన్నం పాండు, ఎంపీటీసీలు కంచి లలితా మల్లయ్య, రాంపల్లి కృష్ణ గౌడ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ బలుగూరి మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, జక్క రాఘవేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు జనగాం పాండు, నీళ్ల ఓం ప్రకాష్ గౌడ్, రేగు వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచి ప్రభుత్వం కోసం ఆలోచించండి

మొదటిపేజీ తరువాయి...

సస్యశ్యామలమయ్యేందుకు రెండు లిఫ్ట్ ఇరిగేషన్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు అందులో ఒకటి ప్రారంభించు కున్నామని, మరొకటి త్వరలో ప్రారంభించుకుంటామని ఆ ప్రారంభోత్సవానికి తానే వస్తానని చెప్పారు.నియోజకవర్గ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే నోముల భగత్ నిత్యం తపించే వారని నోములను గెలిపించే బాధ్యత మీరు తీసుకుంటే నియోజవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటారని చెప్పారు. భగత్ కోరికలన్నీ తీరుస్తారని హామీ ఇచ్చారు. మార్చి తర్వాత రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం అందిస్తామని చెప్పారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మళ్లీ అధికారంలోకి తాగుతున్నామని సౌభాగ్య లక్ష్మి, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ప్రతి సంవత్సరం పెన్షన్ పెంపు, వంటి పథకాలు అమలు చేస్తామన్నారు. మృతిదారుల, మత్స్య కార్మికుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని గొర్ల పెంపకానికి ప్రోత్సహించి 30 వేల కోట్ల మాంసాన్ని ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు, రైతుబంధుకు రాం రాం, దళిత బంధు జై భీం అవుతుందన్నారు. దానివలన మళ్లీ దళారీల రాజ్యం వస్తుందని పొరపాటున కూడా కాంగ్రెస్కు అవకాశం ఇవ్వొద్దని చెప్పారు. ఆలోచించి ఓటు వేస్తే లాభం జరుగుతుందని హైదరాబాదులో మంచి ప్రభుత్వం ఏర్పడుతుందని దానికోసం ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కె కేశవరావు, బడుగుల లింగ యాదవ్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకా చైర్మన్ రామచంద్రనాయక్ ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండు వందల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే నోముల భగత్

**నిడమనూరు:** రెండు వందల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నోముల భగత్ పేర్కొన్నారు. మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల వద్ద ఏర్పాటుచేసిన టిఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన తండ్రి మరణానంతరం 2021 లో నియోజకవర్గ ప్రజలు నన్ను భారీ మెజారిటీతో గెలిపించారని నియోజకవర్గం అభివృద్ధి కొరకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గత 36 ఏళ్లుగా పదవులు అనుభవించి నేనే ముఖ్యమంత్రిని చెప్పుకునే జానారెడ్డి నియోజకవర్గాన్ని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం సుమారు 200 కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు డ్రైనేజీ మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన తిరుమలగిరి సాగర్ మండల కేంద్రం నుండి యాదాద్రి పవర్ ప్లాంట్ ద్వారా హైదరాబాద్కు వెళ్లే విధంగా రోడ్డు మంజూరు చేయాలని తద్వారా గిరిజన ప్రాంతమైన ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కేసీఆర్ కి ఎమ్మెల్యే నోముల భగత్ విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు కే కేశవరావు ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్ జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగిపెద్దలు పార్టీ సీనియర్ నాయకులు కడారి అంజయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.

# డపుకు పెద్దవెంకయ్య మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

**నవతెలంగాణ-చివ్వెంల**

తెలంగాణ సాయుధపోరాటయోదుడు, ప్రభుత్వన్యాయవాది డపుకు మల్లయ్య తండ్రి డపుకు పెద్దవెంకయ్య మృతి బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.మంగళవారం సూర్యా పేట జిల్లా చివ్వెంల మండలం వట్టిఖమ్మం పాడు గ్రామానికి చెందిన తెలంగాణసాయుధ పోరాట యోధుడు డపుకు పెద్ద వెంకయ్య(85) మృతిచెందారు. విషయం తెలుసుకున్న నాగా ర్జున్‌రెడ్డి మృతుని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళు లర్పించారు.కుటుంబసభ్యలను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.అదేవిధంగా విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కూడా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, టేశ్వర్లు,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న,బీఎస్పీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి వట్టెజానయ్యయాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు పాల్గొన్నారు.



c m y k

# ఆత్మీయ పలకరింపులు...కుశల ప్రశ్నలు



**●ఓటర్లకు నేతల సకల మర్యాదలు**

**నవతెలంగాణ-బొమ్మలరామారం**

అధికారంలో ఉన్నప్పుడు ఏదైనా సమస్య వచ్చి, అయ్యా ఆదుకోండి అని దగ్గరికి వెళితే నేడు, రేపు అంటూ ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేయించుకునే నాయకులు ఎన్నికలవేళ... ఓటరు దేవుడి దర్శనం కోసం ఎండనక వాననక రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. అయ్యా, అవ్వ అక్క, చెల్లి, అన్నా, తమ్ముడు అంటూ సామాన్యుడు చుట్టూ తిరుగుతున్నారు. మళ్లీ మళ్లీ తారసబడుతున్నారు. కుశల ప్రశ్నలు వేస్తూ నన్ను మర్చిపోకండి అంటూ రెండు చేతులు ఎత్తి దండం పెడుతున్నారు.

**పదవి మీద ఉన్న ప్రేమ...** మామూలు సమయంలో ఎవరు వచ్చినా, ఏమడిగిన స్పందించని నేతలు.... గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా చనిపోయారని తెలిస్తే చాలు వీలైనంత తొందరగా అక్కడ వాలిపోతున్నారు. బాధితులను పరామర్శించి, తోచినంత ఆర్థిక సాయం చేస్తూ. ఆ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇవ్వటం గమనార్హం. ఇలా ఎప్పటికప్పుడు నియోజకవర్గం చుట్టూ ముడుతూ ప్రజలను ఆకట్టుకునే యంత్రం చేశాడంతో సామాన్యులు ఆశ్చర్యపోతున్నారు. ఎన్నికల అనగానే రాజకీయ నాయకులు అందరూ ఇలా పల్లెల్లో వాలిపోతారని, మిగతా సమయంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా రానివారు.. ఓటు కోసం ఇలా తిరగడం ఎంత స్వార్థం అని వాపోతున్నారు. పదవి మీద ఉన్న ప్రేమ.. సగటు జీవి పై చూపిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# కూసుకుంట్ల అరుణ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-చౌటుప్పల్**

మునుగోడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కూసుకుంట్ల అరుణ మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మీ, ఆసరా పింఛన్లు, 24 గంటల ఉచిత విద్యుత్తు తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన బీఆర్ఎస్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని గెలిపిస్తాయన్నారు. ప్రతి ఇంటి నుండి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. కారు గుర్తుకు ఓట్లు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మెన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కూసుకుంట్ల రమ్య, స్రవంతి, పాశం సంజయ్‌బాబు, సుర్కంటి నవీన్‌రెడ్డి, కానుగు బాలరాజు, గుండెబోయిన వెంకటేశ్, భీమిడి రాంరెడ్డి, దుబ్బాక ఆకాశ్‌రెడ్డి, యాదయ్య, ప్రవీణ్, సతీశ్, లింగస్వామి, రామచంద్రం, వెంకటేశ్, శంకర్ పాల్గొన్నారు.



# 812 పోలింగ్ కేంద్రాలకు రెండో విడత ర్యాండ మైజేషన్ పూర్తి

**● ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సిఎన్ మహేశ్వరన్...**

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**



భువనగిరి ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 566, తుంగతుర్తి నియోజకవర్గానికి 61 పోలింగ్ కేంద్రాలకు, మునుగోడుకు సంబంధించి 126 పోలింగ్ కేంద్రాలు, నకిరేకల్ నియోజకవర్గానికి 59 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం ఎన్ని వందల పన్నెండు టీమ్లను రెండో విడత ర్యాండ మైజేషన్ ద్వారా ఎన్నిక చేసినట్లు ఎన్నికల జనరల్ సి ఎన్ మహేశ్వరన్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే జెండగే, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఏ భాస్కరరావు సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడుత ర్యాండమైజేషన్ పూర్తయినట్లు తెలిపారు. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి మొత్తం 566 పోలింగ్ కేంద్రాలకు, తుంగతుర్తి నియోజక వర్గానికి సంబంధించి 61 పోలింగ్ కేంద్రాలకు, మునుగోడు నియోజక వర్గానికి సంబంధించి 126 పోలింగ్ కేంద్రాలు, నకిరేకల్ నియోజక వర్గానికి సంబంధించి 59 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 812 టీములను రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నిక చేయగా, ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు సంబంధించి ఒక్కొక్క నియోజకవర్గానికి 5 మహిళా టీములు, ఒక దివ్యాంగుల టీమ్, ఒక యువత టీము ఎన్నిక చేయడం జరిగిందన్నారు. రెండవ విడుత ర్యాండమైజేషన్ కార్యక్రమం ద్వారా ఎన్నిక కాబడిన వారికి త్వరలోనే శిక్షణా కార్యకమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# 'అవ్వా...కారుకే వేయాలే ఓటు'

**నవతెలంగాణ-రాజాపేట**



ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో భాగంగా మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో అవ్వ పింఛన్ వస్తుందా అని రాష్ట్ర రజక సంఘం నాయకులు సట్టు తిరుమలేష్ అడగగా ప్రతినెల నెల పింఛన్ వస్తుంది బిడ్డ ఎంతో మురిసిపోతూ సమాధానం చెప్పింది మరి ఓటు ఎవరికి వేస్తావు అనగా ఇంకెవరికి వేస్తాను బిడ్డా నా పెద్దకొడుకు కేసిఆర్ కారు గుర్తుపై వేస్తానని చెప్పింది. మరోసారి ప్రభుత్వ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి 50వేల మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# బీఎస్పీలో చేరికలు

**రామన్నపేట:**మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన పలువురు మంగళవారం బీఎస్పీ లో చేరారు. వారికి బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బహుజనుల ఐక్యత కోసం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో నడవడానికి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలెపాక అంజయ్య, గాదె రమేష్, గాదె కృష్ణ, గాదె వసంత్, మూటపురం శేఖర్, మూటపురం ప్రకాష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు కాకి ప్రసాద్, నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా కాంగ్రెస్

**నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి**



రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేదే కాంగ్రెస్ ప్రభుత్వమే అని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం అన్నారు. మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గునిగంటి రమేష్ భారత వాసుదేవ్ సూర్య పెల్లి రాము యుగంధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం

**నవతెలంగాణ-భువనగిరి**



పట్టణకేంద్రంలోని వివిధ వార్డుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ మంగళవారం కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. చెయ్యి గుర్తు పై ఓటు వేసి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కీర్తి రెడ్డి శ్రీరామ్ రెడ్డి, స్ఫూర్తి రెడ్డి, పొత్నాక్ ప్రమోద్ కుమార్. రవి కుమార్. కూర వెంకటేష్.పోతాంశెట్టి వెంకటేష్.బర్రె జహంగీర్. పడిగేలా ప్రదీప్ రేణుక తంగేళ్లపల్లి శ్రీవాణి. తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

**●సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నర్సింహ**

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**



సీపీఐ(ఎం) సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని, భువనగిరిని అభివృద్ధి చేస్తానని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ కోరారు. సోమవారం రాత్రి ఆయన మండలంలోని బస్వాపురం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అందుబాటులో ఉండే ప్రజా సమస్యలపై పోరాటం చేసే కమ్యూనిస్టు పార్టీలను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మటూరి బాలరాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ, బస్వాపురం మాజీ సర్పంచ్ రాసాల నిర్మల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ రమేష్, కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు కొండమడుగు నాగమణి, నరాల చంద్రయ్య, ఉడత విష్ణు మద్దే పురం బాల నరసింహ, వెంకటేష్, ముదిగొండ కృష్ణ, దేవేందర్, మచ్చ భాస్కర్, కవిత, కుకుట్ల కృష్ణా, సత్యనారాయణ, రెహమాన్, ఎండి బాబు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలకు పెద్దపీట వేసిన సీఎం కేసీఆర్

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్, పేదరికాన్ని నిర్మూలించేందుకు, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకి పెద్దపీట వేశారని, మోట కొండూరు వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం అన్నారు.ఆలేరు పట్టణంలో మంగళవారం ఆయన మాట్లాడారు.ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు, ఆలేరు నియోజకవర్గంలో పార్టీలకతీతంగా గడపగడప అందాయని, మరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రణాళిక రూపొందించారని వివరించారు. ఆలేరు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూస్తూ, నియోజకవర్గం కేంద్రంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారనికి కృషి చేస్తున్నారన్నారు. శాసనసభ ఎన్నికలలో సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపిల మాయ మాటలు ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి కె. మురళి మోహన్ బదిలీ




**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. మురళి మోహన్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతిపై సిద్దిపేటకు బదిలీ అయ్యారు. మంగళవారం ఆయనకూ సన్మాన కార్యాక్రమాన్ని భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ కె. మురళీ మోహన్ భువనగిరిలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జిగా కొద్ది కాలమే పనిచేసినా న్యాయ సేవ సంస్థ ద్వారా న్యాయ సేవలు ప్రజలందరికి అందజేయడంలో కృషి చేశారని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మారుతి దేవి మాట్లాడుతూ జిల్లాలోని న్యాయమూర్తులు కేసులు పరిష్కరించుటలోకృషి చేస్తున్నారన్నారు. ఈ. కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు ఇంచార్జి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, అదనపు జిల్లా న్యాయమూర్తి జి. కవిత, బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్

**నవతెలంగాణ-ఆత్మకూర్ ఎం**



మండలంలోని కూరెళ్ల గ్రామంలో ఆలేరు నియోజకవర్గం ఎంఆర్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి టీఎస్ ఎంఆర్పీఎస్ సంఘం సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కూరల రమేష్ మాట్లాడారు.అనంతరం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి రంగాపురం స్వామి జిల్లా నాయకులు భూషి మహేష్, బైరుపాక నాగరాజు, బొట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | నవంబర్ 15, 2023 | www.navatelangana.com

# కారు గుర్తుకు ఓటేసి పైళ్లను గెలిపించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

కారు గుర్తుకు ఓటేసి భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు 100 మంది బీర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని, ఆయన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల అధ్యక్షుడు జనగాం పాండు,ప్రధాన కార్యదర్శి నీల ఓం ప్రకేష్,సర్పంచ్ చిందం మల్లికార్జున్, గోదా శ్రీనివాస్ గౌడ్, కేశపట్నం రమేష్, అనంతారం గ్రామం బీఆర్ఎస్ యువ నాయకులు వల్లపు విజయ్, దండబోయిన బాలరాజు, గ్రామ అధ్యక్షులు బొట్టు మల్లేష్ సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బోబొల మీన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత,తదితరులు పాల్గొన్నారు.



**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET**
**Dispute. No. 35/2019**

**Between:**
KAPIL CHITS (KOSTA) PVT. LTD.,Macherla Branch
Represented by its, Legal Officer.
.......... Disputant

A N D

Gopavarapu Srinivaulu & Other
......... Opponents

To
1. Gopavarapu Srinivaulu, S/o. Krishna Murthi, Hindu, aged about: 48years, Occ: Business, R/o.H.No.P/444, Mestri Colony, Pylon, Nagarjuna Sagar, Nalgonda Dist.
2. Gaddamidi Gopal,S/o.Pochaiah, Hindu, aged about 58 years, Occ: Head Cosnstable, R/o.D.No.21-10-A,Balaram Nagar, Krupa Complex, Sabalaguda, Hyderabad.
3. Neelapu Raja Rao, S/o.Rama Rao, Hindu, aged about 43 years, Occ: Jr.Sanitory Asst., R/o. H.No.C-26-C, Down Market, V.P.South, Nagarjuna Sagar, Nalgonda Dist.

Whereas the Disputant has filed the above suit against you for recovery of Chit amount due and the suit was posted on 18-11-2023

Hence, you are hereby informed to appear before this court on **18-11-2023 at 10.00 A.M**, either by your self or through your Council. Failing which the matter will be decided Exparte.

**// BY ORDER OF THE COURT //**

**J.SRINIVAS REDDY,**
**ADVOCATE,**
Guntur Dist.

NARASARAO PET,
Date: 14-10-2023

## పోలింగ్ కేంద్రాల్లో మౌలికవసతుల కల్పన

**మొదటిపేజీ తరువాయి...**

25 రూట్లు , సూర్యాపేటకు 24 రూట్లు అలాగే తుంగతుర్తి కి 34 రూట్లు మొత్తం 112 రూట్లు ఏర్పాటు చేశామన్నారు.ఎన్నికల సిబ్బంది, సామగ్రి తరలింపులో ఎక్కడకూడా వాహన ఇబ్బంది కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేపట్టాలని ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులను ఆదేశిస్తూ విద్యుత్ శాఖ సిబ్బంది ప్రతి కేంద్రంలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఇబ్బందుల్లేకుండా కనీస సదుపాయాలు కల్పించాలని సూచించారు. సెక్టార్ అధికారులు తప్పక పోలింగ్ కేంద్రాలను నిరంతరం పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఓ వెంకట్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ సతీష్ పాల్‌రాజ్ , ఏఈ.ఆర్ఓలు , ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అవకాశవాద రాజకీయాలకు తావివ్వొద్దు

**మొదటిపేజీ తరువాయి...**

ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయని మండిపడ్డారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలను మభ్య పెట్టేందుకు కొత్త కొత్త హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారతాయని ఆశించిన పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో మళ్లీ ఎర్రజెండా రాజ్యం కోసం సీపీఐ(ఎం) ప్రకటించిన అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ప్రత్యర్థులకు దీటుగా గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం, ఎంపీటీసీ చాపల మరయ్య, మిర్యాల వెంకన్న, మిర్యాల భరత్, వరుకుప్పల ముత్యాలు, బోట్ట శివ, వ్యాసరాని శ్రీను, వేముల లింగస్వామి, వీరమల్లు, సాగర్ల మల్లేష్, వ్యాసరాని వీరయ్య, వంశీ, గణేష్ ఉన్నారు

**IN THE COURT OF THE CHAIRMAN M.A.C.T. (PRINCIPAL DISTRICT JUDGE)**
**AT : NALGONDA**
**I.A.No.441 OF 2023**
**IN**
**O.P.No.135 OF 2015**

Between:
Kanakati Mutyalu @ Muthyalamma
.....Petitioners

AND

Ayyanna Yetti and Others
.....Respondents

To,
R1. Ayyanna Yetti S/o.Pullaiah, Aged:58 years,R/o.Chinthapally, Chinthalapalem,Huzurnagar, Surya pet District.
(Owner of the Auto bearing No.AP-24-Y-2062)

Take notice that the petitioner has filed the above I.A. for grant of compensation against you and another. The said case is posted to 06.12.2023 for I.A. Appearance.

Hence you are here by directed to appear in person or through Advocate before the court on 06.12.2023 at 10.30 A.M., without fail,failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT//

**KANKANALA RAMESH**
Advocate,Nalgonda.
Cell: 9440068967.

Nalgonda
Date:14.11.2023.

**IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE)**
**AT NALGONDA.**
**O.P.NO.262 OF 2015**

Between:
Mohd. Jaleel Baba @ Jaleel.
...Petitioner.

AND

Shaik Hafeez and others.
...Respondents.

To,
R4.K. Sujatha W/o Thrinadha Rao, Aged: Major, R/o H.No.6-1-767/A, Padmavathi Colony, Railway Quarters, Nalgonda Town and District.

Take notice that the Petitioner has filed the above O.P. for grant of compensation on account of injuries sustained by him in a motor vehicle accident against you and others. The said O.P. is posted to 13-12-2023 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through Advocate before the court on 13-12-2023 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT//

**NUKALA NARASIMHA REDDY**
Advocate,Nalgonda.

Nalgonda
Date:14.11.2023.

## PUBLIC NOTICE

The general public hereby informed that of **POTTI MADHU S/O.POTTI SIDDAIAH** aged about 40 years, Occ: Private Employee, R/o. 17-1-391/j2/27 e 1554, Singareni Colony, Near Vignynajothi School, Saidabad, Hyderabad has approached the Shriram Finance Ltd., Medchal Branch, Hyderabad by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **POTTI MADHU S/O.POTTI SIDDAIAH** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY-A**

First Legal Opinion in respect of all that the Part and Parcel of the Open Plot bearing No.360/A, in Sy.Nos.726/2AM/9/2, 726/2AM/2, 726/2AM6/2, 726/2AM7/2, 726/2AM8/1, 726/2AM5/A, 726/ AANA/10, 726/ 2RURAA/1/2, 726/RU/7, 726/RU/11, 726/3/A, 726/Q/4, 726/RU, 726/RU/21, 727/RU/2, 726/RU/ 14/2, 726/RU/2/ 1/2, 726/RU/2, 726/RU/2AA, 726/ANA, 726/RU/7, 726/AA8, 726/DHA2, 726/UU/3, 726, 726/SHA/ 10, 726/SHA/ 11, 726/SHA/ 12, 726/SHA/ 13, 726/SHA/ 14 851/4/EE/3, 726/ANA7/U, 726/SHA8/ 1, 726/2RU/2/AA/ 1/2, 726/RU/2/2, 726/RUU/13, 726/2A/5 8s 726/ANA7/U admeasuring 120 Sq.Yds., Vide confirmed in TLP.No. 28/2021/H, by the Regional Deputy Director of Town and Country Planning, Hyderabad "SPECTRAL GALAXY PHASE-IV", Masaipet Village, Yadagirigutta Mandal, Yadadri Bhuvanagiri Dist., and bounded by:-

**NORTH**: Plot No.360/North Part
**SOUTH**: Plot No.360/Middle Part
**EAST**: 33'-0" Wide Road **WEST**: Plot Nos.348 86 349

**R. VENKATESHWAR RAO**
**Advocate, & Panel Advocate of SHRIRAM FINANCE LTD.**
5-3-29, Near Ramalayam Temple, Kukatpaly, Hyderabad - 72.
Cell.: 9391093566, 8519985749
Email : Venkateshwarraoadv@gmail.com

## PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Pabbu Venkatesh S/o Swamy** Telangana State, has approached M/s Shriram Finance Ltd, Shalibanda Branch, Hyderabad for depositing his title deeds under Gift deed Doct.No. 7572/2023 dated 26-10-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to Sri. Pabbu Venkatesh S/o Swamy and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that piece and parcel of open house plot, admeasuring an area of 230.00Sq.Yds equivalent to 192.28Sq.Mtrs, out of total admeasuring 305Sq.Yds, in H.No. 1-95 west part, situated at Pathangi Village, Choutuppal Revenue Mandal, Pathangi Grampanchayat, Yadadri-Bhuvanagiri District, Telangana state and Bounded as Follows: **NORTH** : House of Vattipally Ramulamma
**SOUTH** : House of Pabbu Mallaiah
**EAST** : H.No. 1-95, East part of Donor **WEST** : 12' wide Road

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,**
**Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

## PUBLIC NOTICE

The general public are hereby informed that **Sri. Redapaka Suresh, S/o Redapaka Yadaiah**, aged about 41 Years Occ:-Business, R/o H.No.5-55, Gundrampally Village, Chityal Mandal, Nalgonda District-508114, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Shalibanda Branch, Hyderabad for depositing his title deeds Doct.No. 16762/2023 dated 30-10-2023 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to Sri. Redapaka Suresh, S/o Redapaka Yadaiah, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot No. 15 , in Sy.Nos. 640, 640/AA5, 640/AA5 and 640/E5, admeasuring 251.00 Sq.Yds or equivalent to 209.86 Sq.Mtrs, situated at Padmasri Townships, Gundrampally Village, Chityal Mandal, Nalgonda District, Telangana State and Bounded as follows:
**North** : Negibhbour's Land
**South** : Plot No. 16 North Part
**East** : Plot No. 19 North Part
**West** : 33'0 Wide Road

**For NomosVistas, The Lawyers,**
**Govardhan Venu,**
**Advocate & CEO**
C-701 Skyline & Sterling Residency,
Basheerbagh, Hyderabad 29.
Mob:- 9849091266

GSTIN:36AAAAT3409M1ZC STD:08685 TEL: 242586,244119,244120

**THE YADAGIRI LAKSHMI NARASIMHA SWAMY CO-OPERATIVE URBAN BANK LTD.,**
(Regd. No. 1195/TH)
#1-5-327& 328,Station Road, Bhongir - 508 116,
Dist: Yadadri Bhuvanagiri (T.S)
Website:www.ylnscoopbank.com E-mail: ylnsbank@ylnscoopbank.com

**స్వాధీనత ప్రకటన (రూల్ 8 (1) స్థిరాస్తి కొరకు**
**సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో రూల్ 8 (1)**

ఏదైతే క్రింది సంతకందారు ది యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ & రికన్స్ట్రక్షన్స్ అఫ్ ఫైనాన్సియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ అఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (చట్టం 54 అఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో రూల్ 2 (ఎ) తో చదువబడే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొని తేది:21.10.2022 నాటి డిమాండ్ నోటీసును జారీ చేసి ఋణ గ్రహీత సామల సరేష్ కుమార్ S/o. సత్యనారాయణ మరియు గ్యారెంటీర్లకు శాగంటి నర్సింహా, సామల కృష్ణవేణి, మంద నవనీత తేది:30.09.2022 వరకు లెక్క కట్టబడిన విధంగా నోటీసులో తెలిపిన మొత్తం Rs.2,65,107.00 (రూపాయలు రెండు లక్షల అరవై ఐదు వేల ఒక వంద ఏడు రూపాయలు మాత్రమే) లను మరియు 01.10.2022 నుండి వర్తింపుతో అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీతో సహా సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

పైన తెలిపిన సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో ఋణ గ్రహీత/గ్యారెంటర్లు విఫలమైనందున 08.11.2023 వ తేదీన సంబంధిత సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 తో చదువబడే సదరు చట్టంలోని 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకం దారు స్వాధీన పర్చుకున్నారని ఋణ గ్రహీత/గ్యారెంట్లరకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా ప్రకటించడమైనది.

(ప్రస్తుతం 31.10.2023 వరకు చెల్లించవలసిన మొత్తం Rs.2,27,897.00 (రూపాయలు రెండు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు మాత్రమే) లను మరియు 01.11.2023 నుండి వర్తింపుతో అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ వర్తించును)

**లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు :-**

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా స్వాధీనపర్చుకున్న ఆస్తులతో ఏ విధమైన లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తులతో లావాదేవీలు జరుపుట అనునది ది యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ వారికి మొత్తం Rs.2,27,897.00 (రూపాయలు రెండు లక్షల ఇరవై ఏడు వేల ఎనిమిది వందల తొంభై ఏడు మాత్రమే) లను మరియు 01.11.2023 నుండి వర్తింపుతో అంగీకరించిన రేటు వంతున తదుపరి వడ్డీ చార్జీలు/వ్యయాలతోపాటు మొత్తము చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలు రుణగ్రహీతలు శ్రద్ధ వహించవల్సిందిగా కోరబడినది.

**స్థిరాస్తి వివరణ:-**

గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ నెం.1246/2010, తేది:16.04.2010, వ్రాయించుకున్నవారు సామల కృష్ణవేణి W/o. సత్యనారాయణ, ఇంటికి అనుబంధంగా ఉన్న ఓపెన్ ప్లాట్ ఇల్లు నెం.1-4-168 (నివాస ప్రాంతం), 175 చదరపు గజములు సరియగు 145.48 చదరపు మీటర్లు, తాతా నగర్, భువనగిరి టౌన్ మరియు మండలం, జిల్లా యాదాద్రి భువనగిరి. ఇది భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉంది.

**సరిహద్దులు :- ఉత్తరం:** దాసపాటి పాపయ్య ఇల్లు **దక్షిణం:** 30 వైడ్ రోడ్డు
**తూర్పు:** ఇల్లు నెం.1-4-168 స్థిరనివాసులు **పడమర:** పొరుగు ఇల్లు

అధికారిక సంతకం
**ది యాదగిరి లక్ష్మీ నరసింహా స్వామి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, భువనగిరి**

**తేది: 15.11.2023**
**ప్రదేశం: భువనగిరి.**

# ప్రజల పక్షాన నిలబడేది ఎర్ర జెండా మాత్రమే

**• సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**



ప్రజల పక్షాన నిలబడేది ఎర్రజెండా మాత్రమేనని, అభివృద్ధిని విస్మరించిన పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని, నిత్యం ప్రజాసేవలో ఉండే తనను గెలిపించాలని నల్లగొండ నియోజక వర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కనగల్ మండల ఎక్స్ రోడ్డు, కనగల్ గ్రామం తోపాటు తిమ్మనగూడెం, తేలకంటి గూడెం, లింగోటం, మాదారం, ఇరుగంటిపల్లి, చెట్ల చెన్నారం తదితర గ్రామాలలో విశృతంగా ప్రచార నిర్వహించి మాట్లాడారు. వందలాది మంది పేదలు ఇంటి స్థలాలు లేక సొంత ఇంటి నిర్మాణం కలగానే మిగిలిపోయిందని అన్నారు. గ్రామాలలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ కూడా పేద ప్రజలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే అది ఎర్ర జెండా తోనే సాధ్యమన్నారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని, అర్హులైన వారికి రేషన్ కార్డులను ఇవ్వాలని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఆశాలకు కనీస వేతనం చెల్లించాలని ఇలా అనేక సందర్భాలలో రైతులు, పేద ప్రజలు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన పోరాటాలు చేసి చరిత్ర కేవలం సిపిఎంకే ఉందని ఆ ఘనత ఎర్రజెండాకే దక్కుతుందన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు కానుగ లింగస్వామి, అక్రమ్, సుల్తానా, మారయ్య, బ్రహ్మానందరెడ్డి, లింగయ్య పిఎన్ఆర్ శంకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం ఉద్యమాలు చేశాం... ప్రజల కోసం అభివృద్ధి చేశాం

**• గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**నవతెలంగాణ- ఆత్మకూర్ఎం**



ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ప్రతిరోజు అనేక ఉద్యమాలను చేశామని, రాష్ట్రంఏర్పడిన తర్వాత ఆలేరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడి అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాయిపల్లి, సర్వేపల్లి, తిమ్మాపురం, కామిని గూడెం, మొరిపిరాల, సింగారం, మోదుగుంట, చిన్న గూడెం, ఆత్మకూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి, రాజకీయాలకు అతీతంగా గడపగడపకు సంక్షేమ పథకాలు అందించారని చెప్పారు. అతిత్వరలోనే మండలానికి గోదావరి జలాలను అందిస్తానని, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం అభివృద్ధిలో కొనసాగాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓట్లు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ జిల్లా నాయకులు మోతే పిచ్చిరెడ్డి, సూదగాని హరిశంకర్ గౌడ్, కొప్పుల అరదీప్ రెడ్డి సర్పంచులు పంజాల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, ఎల్లయ్య, కోల సత్తయ్య ఎంపీటీసీ సభ్యులు యాస కవిత, పల్లెర్ల సత్యనారాయణ మండలనాయకులుయాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, భాషబోయిన ఉప్పలయ్య, పి పూర్ణచందర్ రాజు, గడ్డం దశరథ, కాలే మల్లేష్, లగ్గాని రమేష్, నాతి రాజు, పి హేమలత, బిసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ, జయ శ్రీ, అజీముద్దీన్ పాల్గొన్నారు.



## భువనగిరి, మునుగోడు, నకిరేకల్‌లో రోడ్‌షోలు

**• 27న భువనగిరికి సీతారాం ఏచూరి రాక**

**• సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఎండి. జహంగీర్**

**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి, మునుగోడు, నకిరేకల్ సీపీఐ(ఎం) అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో రోడ్ షో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ తెలిపారు. మంగళవారం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భువనగిరి నియోజవర్గం లో కొండమడుగు నరసింహ మునుగోడు నియోజకవర్గంలో దోనూరి నర్సిరెడ్డి ,నకిరేకల్ లో బొజ్జ చిన్న వెంకులు పార్టీ తరపున పోటీ చేస్తున్నారన్నారు. ఈ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ,కాంగ్రెస్, బీజేపీలను ఓడించి సిపిఎం అభ్యర్థులను ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఉత్తమ పార్లమెంటీరియన్ సీతారాం ఏచూరి ఈ నెల 27న మధ్యాహ్నం రెండు గంటలకు భువనగిరిలో రోడ్ షో లో పాల్గొంటారని తెలిపారు. అలాగే ఈ నెల 19న చౌటుప్పల్ కేంద్రంలో సీపీఐ(ఎం) జాతీయ నాయకులు మాజీ ఎంపీ పెనుపల్లి మధు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు రోడ్ షోలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. కమ్యూనిస్టులేని అసెంబ్లీ దేవుడు లేని దేవాలయం లాంటిదన్నారు. పోరాడే కమ్యూనిస్టులకే అధికారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరు మల్లేశం పాల్గొన్నారు.



## సీపీఐ(ఎం) నుండి రవినాయక్ బహిష్కరణ

**• ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి**

**నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్**

సీపీఐ(ఎం) పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా, ఒంటెద్దు పోకడలతో ప్రవర్తిస్తూ పార్టీకి నష్టం చేస్తున్నందున పార్టీ నుండి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవినాయక్‌ను బహిష్కరిస్తున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మహాసభ నుండి పార్టీ పనిలో లేకుండా సొంత పనులు చేసుకుంటూ నేడు పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పార్టీ నుండి రవినాయక్‌ను బహిష్కరిస్తున్నట్టు తెలిపారు.పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పాండునాయక్, షేక్‌యాకుబ్, మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, పట్టణ నాయకులు శీలం శ్రీను, పాశం వెంకటనారాయణ,యలక సోమయ్య, రన్‌మియా, రామ్మూర్తి, కోదాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం

**• కాంగ్రెస్ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**నవతెలంగాణ-వలిగొండరూరల్**



అణగారిన వర్గాల అభివృద్ధి,సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భువనగిరి శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని లోతుకుంట, గొల్నేపల్లి, దాసిరెడ్డిగూడెం, రెడ్లరేపాక, కంచనపల్లి, మాధవనగర్, పహిల్వాన్ పురం, గ్రామాల్లో స్థానిక నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల కాలంగా భువనగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకుల కుటుంబాలే అభివృద్ధి చెందిన విషయం ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు ఇండ్లు, అరు గ్యారంటీ స్కిములను అమలు చేస్తామన్నారు. తనకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి, ఎంపీటీసీ బెలిద నాగేశ్వర్, కసుబ శ్రీనివాస్ రావు,బాతరాజు బాల నర్సింహ,పాశం సత్తిరెడ్డి,ఉలిపే మల్లేశం,బడుగు సత్యనారాయణ,కందాల రామకృష్ణా రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, చిలుగురి సత్తిరెడ్డి,గరిసే రవి,పల్లెర్ల రాజు,దేశబోయిన బాలస్వామి,జంగం శంకరయ్య,కందుల నరేష్,జాని,యాదయ్య పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశా ఆదరించండి

**• బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు**

**నవతెలంగాణ-దామరచర్ల**



నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి తనను గెలిపించాలని మిర్యాలగూడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కరరావు కోరారు. మంగళవారం మండలంలోని కొండ్రపోల్, రాళ్ళవాగు తండా, రాళ్ళవాగు తండా ,దుబ్బ తండా ,సొంగ తండా ,పార్థు నాయక్ తండా ,బందావత్ తండా, దనావత్ తండా, మిత్తగూడెం, దిలావర్ పూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రగతి ప్రచార యాత్రలో ఆయన మాట్లాడారు. 500 జనాభా గల ప్రతి తండాను గ్రామ పంచాయితీ గా చేయడంతో పాటూ వాటి అభివృద్ధికి పెద్ద ఎత్తున బిఆరెస్ ప్రభుత్వం నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ఏర్పాటు తో దామరచర్ల మండలం ఎంతో అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. ఎంతో మందికి ఉద్యోగాలు లభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, జెడ్పిటీసీ లలిత హతిరామ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించాలి

**• సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు**

**నవతెలంగాణ-చిలుకూరు**



ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బేతవోలు గ్రామంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికలలో ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపించాలని, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని సూచించారు బీఆర్ఎస్,కాంగ్రెస్, బీజేపీ ప్రజలకు డబ్బులను ఎరగా వేసి మాయమాటలతో గద్దెనెక్కాలని చూస్తున్నాయన్నారు.ఆయా పార్టీల అభ్యర్థులను అసెంబ్లీకి పంపిస్తే ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు.ఒక్కసారి వేసే ఓటు ఐదేండ్లపాటు ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టుతుందన్నారు.ప్రజలు తెలివిగా గుర్తించి ప్రజల పక్షాన నిలబడి పోరాడే వ్యక్తులను అసెంబ్లీకి పంపించాలన్నారు .రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా.. ప్రజలు అభివృద్ధిలోకి రావాలన్నా ఎర్రజెండా పార్టీ అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.కేసీఆర్ కల్లబొల్లి పథకాలతో ప్రజలను మోసం చేస్తున్నారని సూచించారు.ఇప్పటికైనా ప్రజలు విషయాన్ని గమనించి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.కొంతమంది ఎమ్మెల్యేలు స్వార్థ బుద్ధితో డబ్బు వ్యామోహంతో అక్రమ అర్జన చేస్తూ కోట్లు సంపాదిస్తూ ప్రస్తుత జరుగుతున్న ఎన్నికలలో డబ్బులతో ప్రచారం ఉధృతంగా నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, మండలకార్యదర్శి నాగాటి చిన్న రాములు,సీనియర్ నాయకులు బత్తిని అలివేలువెంకటయ్య, మండల కమిటీ సభ్యులు నారసాని వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, పిల్లి వీరమల్లు, గట్టు లింగయ్య, నారబోయిన కృష్ణ, అంజనేయులు పాల్గొన్నారు.

## కేసీఆర్ బీమాతో.. ఇంటింటికీ ధీమా

**నవతెలంగాణ-దేవరకొండ**

బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ సతీమణి రమావత్ శ్యామల ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మంగళవారం పట్టణంలోని ఆరో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల దాస్ చెన్నయ్య, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, నియోజకవర్గ అధ్యక్షుడు బోడ్డుపల్లి కృష్ణ, సరికొండ జనార్ధన్ రాజు, ముత్యాలు, చేరుపల్లి జయలక్ష్మి, పొట్ట మధు, ఖాజా, పల్లెపు అశోక్, శ్రీను, తిరపతయ్య, మహిళలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి సతీమణి విస్తృత ప్రచారం

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

నలగొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సబిత వెంకట్ రెడ్డి, కూతురు శ్రీనిధిలు మంగళవారం నల్గొండ పట్టణంలోని 31,32 వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీమ్ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాడని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం ఆరు గ్యారెంటీ స్కీములను అమలు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ ఖయ్యూం బేగ్, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కేసాని కవిత, దుబ్బ రూప, వంగాల సుమతి అనిల్ రెడ్డి, జూలకంటి స్వాతి సైదిరెడ్డి ,నంద్యాల మౌనిక,గాదె ఉమారాణి, రఫీ, ముజ్జు, అఖిల్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'పంఛర్ కాబోయే కారుకా ? అన్నం పెట్టే చేయికా ?'

**నవతెలంగాణ-మునుగోడు**



గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను విస్మరించి అరాచక పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ కారు ఈ ఎన్నికల్లో పంచర్ కాబోతుందని పంచర్ కాబోయే కారుకు ఓటేస్తారా ? అన్నం పెట్టే చేయి గుర్తుకు ఓటేస్తారా అంటూ మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం మండలంలోని కొరటికల్, గూడపూర్, కల్వలపల్లి, పులిపలుపుల, ఊకోండి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన రాజగోపాల్ రెడ్డికి మహిళలు బోనాలతో, కోలాట బృందాలు, డప్పు కళాకారులు గ్రామంలోని కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడునర సంవత్సరాలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మునుగోడు ప్రజల గోడును వినిపించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కు వందసార్లు అపాయింట్మెంట్ అడిగితే ఎ రోజు అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉన్న కైలాస్ నేత, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి నెలికంటి సత్యం, నారా బోయిన రవి, కుంభం శ్రీనివాస్ రెడ్డి, వేంరెడ్డి జితేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు భీమనగొని సైదులు, నారాయణ , మందుల బీరప్ప ,యువజన కాంగ్రెస్ నాయకులు నక్క వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా ఆదరించండి

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

'పేదల కష్టనష్టాలు తెలిసిన వాడిని ఈ నల్లగొండ గడ్డమీద పుట్టిన బిడ్డని నిరంతరం అందుబాటులో ఉంటా ఒక్కసారి ఆదరించండి' అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ వాకర్స్‌కు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని 28,29,30 వార్డుల్లో గడపగడప ప్రచారం నిర్వహించి సింహం గుర్తు పై ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశాడు. నల్లగొండ నియోజకవర్గంలో అనాది నుంచి ఏ దళిత బహుజనులను రాజకీయంగా ఎదగనీయడం లేదని, అడుగడుగునా బహుజనుల ఆత్మగౌరవాన్ని అవమాన పరుస్తున్నారని అలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలంటే నాలాంటి వాళ్లు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గాన్ని ఒకరిద్దరి వ్యక్తుల చుట్టే తిప్పుకుంటున్నారని ఇది ప్రజాస్వామ్య పద్ధతి కాదని అన్నారు.

## 'కలిసుంటే రాజ్యాధికారం మనదే'

**నవతెలంగాణ-చండూరు**

ఓటు మనదే సీటు మనదే కలిసుంటే రాజ్యాధికారం మనదే అని స్వతంత్ర అభ్యర్థులు మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇన్చార్జి జిల్లా వెంకటేష్ మాదిగ, ఎమ్మెస్ జాతీయ నాయకులు చైర్మన్ మల్గ యాదయ్య, ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్, ఆచ్చిన శ్రీనివాసులు, అవ్వారి వేణు కుమార్, పేపర్ వెంకట్ రెడ్డి, బుషిపాక వెంకటయ్య, మెగావత్ చంద్ర నాయక్, నూనె సురేష్, పూదరి సైదులు, మంగి మహేష్ నరసింహ ఆనంద్‌లు అన్నారు. మంగళవారం స్థానిక చౌరస్తాలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన చండూరు మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు పలువురు నేతలు హాజరై మునుగోడు అభివృద్ధిలో భాగంగా వెనుకబడిందని అన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**నవతెలంగాణ-నకిరేకల్**



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ను గెలిపించాలని కోరుతూ నకిరేకల్ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు దంపతుల ఆధ్వర్యంలో మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే గ్యారెంటీ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఆ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు సంక్షేమ పథకాలు

● నల్గొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని నల్గొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 7, 9 వార్డులలోని పలు కాలనీలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఈ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోమటిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దత్తత పేరుతో నల్గొండ నియోజకవర్గ ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేశాడని ధ్వజమెత్తారు. నల్లగొండలో ఒక్క రోడ్డు వేస్తే నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందినట్లా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాను ఎంజి యూనివర్సిటీ, నల్గొండ రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి, గ్రామాల్లో సబ్ స్టేషన్ తో పాటు ఇంకా ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,7 వ వార్డు ఇంచార్జ్ గుండగోని సాయి, మహమ్మద్ అబ్దుల్ ఖయ్యూం, 9వ వార్డు కౌన్సిలర్ చిన్నాల అలివేలు జానయ్య, పిల్లి రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవం



చిట్యాలటౌన్‌లో..

**నవతెలంగాన-చిట్యాలటౌన్**

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని అక్షర్డ్ పాఠశాలలో మంగళవారం భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతినే బాలల దినోత్సవంగా ప్రతిఏటా ప్రజలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గడ్డం విశ్వనాథ్, ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ ,అధ్యాపక బృందం నమ్ముల ఆనంద్ కుమార్, బత్తుల కన్నయ్య, పెద్ది పద్మ, షమీం ఉన్నిసా బేగం, యాకారి యాదయ్య, ఎస్ జ్యోతి, వి సుధారాణి, జుబేదా, స్వాతి, ధనలక్ష్మి, రమాదేవి, మౌనిక, ప్రసన్న, ఆసియా, ఎస్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

**భవిత విద్యా వనరుల కేంద్రంలో..**

భవిత విద్యా వనరుల కేంద్రంలో బాలల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వేషధారణ పోటీలు నిర్వహించి బహుమతులను హైదరాబాద్ కు చెందిన ఎన్ఎస్ఆర్ డెవలపర్స్ అధినేత నల్లమల్లి శ్రీనివాస్ సమకూర్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షకులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత చిన్నారులను అభినందించారు. వరలక్ష్మి, సరిత, సీఆర్పీ జాన్, ప్రవళిక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




చండూరులో..

**చండూరు:** చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎడ్ల బిక్షం మాట్లాడారు. బాల సాహితీ వేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన 'బంతిపూలు' బాలల కథలను పిల్లలచే ఆవిష్కరింపజేసి మాట్లాడారు. ప్రతిరోజు గ్రంథాలయం పీరియడ్ లో విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మమత, వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి , నరసింహారావు నాగశ్రీ, విజయలక్ష్మి, భార్గవి, సోఫియా, సరిత, యాదయ్య, లియాకత్ అలీ, సుధాకర్ రెడ్డి, సునీత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

**సన్‌షైన్ పాఠశాలలో..**

స్థానిక సన్‌షైన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో తల్లిదండ్రులు వారి పిల్లలతో కొంత సమయాన్ని గడపాలని, విద్యార్థినీ విద్యార్థులు సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించి తల్లిదండ్రులతో కలిసి ఆనందంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా ప్రిన్సిపల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**సేయింట్ థామస్ స్కూల్‌లో..**

**పెద్దవూర:** మండలంలోని గర్నెకుంట గ్రామంలో సేయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, ఏం ఆర్పియస్ డిస్ట్రిక్ట్ అధ్యక్షుడు ఆడెపు నాగార్జున,ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల శివానంద రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి,గాలి నరేందర్ రెడ్డి, మధు, యాదయ్య, విద్యార్థులు, టీచర్స్ పాల్గొన్నారు.

అలాగే.. మండలంలోని చలకుర్తి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-1 సెంటర్లో మంగళవారం జాతీయ బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ టీచర్ యాదమ్మ, సర్పంచ్ లలిత వెంకట్ రెడ్డి మాట్లాడారు. గర్భిణీలు ఏ విధంగా పౌష్టికాహారం తీసుకోవాలో మూడు పూటలు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు, గర్భిణులు, బాలింతలు, విద్యార్థులు ఉన్నారు.



నల్లగొండలో..

**నల్గొండ కలెక్టరేట్:** మహిళా, శిశు, వికలాంగ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బాలసదనం, శిశు గృహ నందు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి మాట్లాడారు. అదేవిధంగా ఆశ్రయం పొందుతున్న బాలికలకు పాలిటెక్నిక్ కోర్స్ చదువుకునేందుకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా ప్రవేశం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉన్నత విద్యాభ్యాసం చేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలసదనం చైర్మన్ సిహెచ్. కృష్ణ, సభ్యులు ఈ. భాస్కర్, వి. లక్ష్మీ, కిరణ్, కే. వెంకన్న, బిఆర్పి కోఆర్డినేటర్ కె. గణేష్ సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మర్రిగూడ:** బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెరుకు శ్రీరామ్ గౌడ్,నల్ల రాఘవేందర్ గౌడ్, పానాగంటి తేజ సాయినాథ్,చందన్, నల్ల శంకర్,మండల స్వామి పాల్గొన్నారు.

**నాగార్జునసాగర్:** బాలల దినోత్సవాన్ని స్థానిక న్యూకిడ్స్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరసింహ ఉపాధ్యాయులు రజియా, మంగాదేవి, హుస్సేన్ బి, నాగమణి, మల్లిక, స్నేహలత, నిహారిక, నాగరాజు, రిబిక, మరియు పుష్పలత ఈదయ, విజయ్ పాల్గొన్నారు.

**నకిరేకల్:** పట్టణంలోని ఎస్వీఆర్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ శివరామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో బాలల దినోత్సవం



యాదగిరిగుట్ట

**నవతెలంగాణ-చౌటుప్పల్**

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని చందన పాఠశాలలో మంగళవారం నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు నెహ్రూ వేషధారణతో పలువురిని అలరించారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో అవ్వారు గోవర్ధన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి బడుగు శ్రీరాములు, ఉపాధ్యాయులు స్వప్న, నర్మద, పద్మ, రేణుక, గీత, అర్చన, జగదీశ్వరి, స్రవంతి, కవిత పాల్గొన్నారు.

**గ్రీన్‌గ్రోవ్‌లో:** చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాలలో మంగళవారం నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటలపోటీల విజేతలకు బహుమతులు ప్రదానంచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ట్రినిటీలో :** మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ కేవీబీ.కృష్ణారావు, ఉజ్జిని మంజుల పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భువనగిరి :** నేటి విద్యార్థులే రేపటి బావి భారత పౌరులని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు మంగళవారం 14 నవంబర్ బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు దేశ అభివృద్ధికై విద్యార్థుల పాత్ర ముఖ్యమని విద్యార్థులు ఆ దిశగా దేశ అభివృద్ధికి మంచి నిర్మాణాత్మకమైన ఆలోచనలతో ముందుకు సాగి ఉన్నతమైన దేశ నిర్మాణం కోసం ముందు కృషి చేయాలి అన్నారు అనంతరం క్రీడా పోటీలలో మరియు ఇతర పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ బహూకరించి అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ థామస్ చాకో, ఏవో జి రవి, అకాడమిక్ కోఆర్డినేటర్ జేష్ పి ఈ టి లు కే శ్రీకాంత్, లావణ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విజ్ఞాన్ లో ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు**

**యాదగిరిగుట్ట:** పట్టణం లోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.బాలల దినోత్సవ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు బాలల దినోత్సవం గురించి నెహ్రూ గురించి ఉపన్యాసం లో వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ రామ్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**రాజపేట :** మండలంలోని నమిలే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ134 వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు భారతి, దుర్గా రెడ్డి ,హసనొద్దీన్, మల్లేశ, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట మండల కేంద్రంలో కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి జోహార్ లాల్ నెహ్రూ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు ఆయన జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ,మాజీ జెడ్పిటిసి నాగిర్తి రాజిరెడ్డి, కాలే సుమలత, రాపోలు లక్ష్మారెడ్డి, శ్రీశైలం అంకతి బాలయ్య, గౌటే లక్ష్మణ్ ,సిపిఐ మండల నాయకులు చిగుళ్ల లింగం, మేడిశెట్టి సురేందర్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**ఆలేరుటౌన్ :** 'నేటి బాలలే రేపటి పౌరులు' అని ప్రముఖ విద్యావేత్త, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ , బండిరాజుల. శంకర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆయన అన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా సంస్కారంతో కూడిన విద్యను పొందాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పసి పిల్లలు దేవునితో సమానం అని, వాళ్ళ హృదయాలు స్వచ్ఛమైనవని, కల్లా కపటం తెలియని నిష్కల్మషమైనవని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల. రమేశ్, ఉపాధ్యాయులు జూకంటి. సిద్ధులు, బి. రమేశ్, ఎన్. భీమేశ్, జయమ్మ వాణిశ్రీ, పరమేశ్వరి, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, ఎం. భవాని, స్వరూప, సరస్వతి, దీపిక, లలిత, కవిత, శ్వేత, కె.భవాని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అసమర్ధ,అబద్ధాలతో మోసం చేస్తున్న బీఆర్ఎస్,బీజేపీలను ఓడించండి

- జాగో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ , రిటైర్డ్ ఐఎఎస్ ఆకునూరి మురళి

**నవతెలంగాణ-భువనగిరి**



అసమర్ధత,అబద్ధాలు, అహంకారంతో పాటు మత విద్వేష, ఫాసిస్టు పాలన సాగిస్తున్న మోడీ సర్కారును, అవినీతి నియంతృత్వ కేసీఆర్ పాలనను అంతమొందించాలని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ , రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక, జాగో తెలంగాణ బస్సుయాత్ర 14 వరోజు భువనగిరి జిల్లా లోని బీబీనగర్. భువనగిరిలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వేలకోట్ల కుంభకోణాలతో కేసీఆర్ కుటుంబం తన్నుకుపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిషన్ భగీరథ పేరిట అడ్డు అదుపులేని అవినీతి జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం విదేశాలలో ఉన్న నల్ల ధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తామని , ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు అనే భారీ ఎజెండాను ప్రకటించి మొండి చేయి చూపిందన్నారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న మోడీ, కేసీఆర్ సర్కార్లను ఓ డి ం చా ల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పద్మజా షా, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ప్రొఫెసర్ రమ,నైనాల గోవర్ధన్, హన్మష్ ,దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ , దళిత ఐక్యవేదిక జిల్లాఅధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.శివలింగం, పులి కల్పన, పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మామిడికాయల పరశురాం, సామాజికోద్యమ నాయకులు కొడారి వెంకటేశ్, మల్లారెడ్డి, పాల్గొన్నారు.

## ప్రతి ఓటర్ కు స్లిప్పులు అందులో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

- రాష్ట్ర సంయుక్త ప్రధాని ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**




ప్రతి ఓటరుకు ఓటరు స్లిప్ అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ సూచించారు. మంగళవారం ఆయన రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ క్యాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్ క్యాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శేఖర్ రెడ ఉన్నారు.

## నిలిచిపోయిన మురుగునీరుతో ప్రజల అవస్థలు

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ఆలేర్ పట్టణంలో లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన మురికి కాలువలలో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. పట్టణంలోని క్రబాస్తాన్ నుండి రైల్వే గేట్ ,బాదురుపేట చౌరస్తా వరకు,రైల్వే గేట్ అండర్ పాస్ వద్ద మురుగునీరు నిలిచిపోయి, కంపు కొడుతుండడంతో, వాసన భరించలేక స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. దుకాణ సముదాయాల పక్కనే మురికి నిరు నిలవడంతో నిలబడే పరిస్థితి లేదని దుకాణాలు నిర్వహకులు తెలిపారు. వెంటనే మురికికాలువను శుభ్రం చేయాలని దుకాణదారులు ఎగిరి. వెంకటేష్,వీరేశం,పత్తి.రాములు, పురపాలక శాఖ అధికారులని కోరుతున్నారు.

## నివాళులర్పించిన నాయకులు

**నవతెలంగాణ-రామన్నపేట**



మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన నాలిక మారమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం ఆమె భౌతికాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సంతాపం తెలిపి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు తెలిపినట్లు శంభాల వెంకటేష్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో కొత్తగూడెం గ్రామ సర్పంచ్ చిల్లర కైలాసం, లక్ష్మాపురం గ్రామ మాజి సర్పంచ్ శంబాల ముత్తయ్య, కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి సునీతను గెలిపించాలని ప్రచారం

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి. సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోరుతూ బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు సీస మహేశ్వరి ఆధ్వర్యంలో, వార్డు అధ్యక్షురాలు మొరిగాడి సుజాతతో కలిసి మంగళవారం మున్సిపాలిటీ ఒకటవ వార్డులో ఇంటింటికి బొట్టు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. సునీత ని గెలిపించాలని కోరుతూ వార్డులోని పలు కాలనీలలో ఓటర్లను కలిశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా సభ్యులు, బొట్ల. పద్మ, నీలపెల్లి. కవిత, ఆలేటి. అరుణ, శమీ, భాగ్యలక్ష్మి కటకం. సుజాత, బొమ్మల. రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**



చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా గుండ్ల చంద్రశేఖర్ ముదిరాజ్‌ను మంగళవారం నియమించారని చౌటుప్పల్ మండలఅధ్యక్షులు నల్లెంకి వెంకటేష్ గౌడ్ తెలిపారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ నా నియమాకాన్ని సహకరించిన ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్, రాష్ట్ర ఓబీసీ అధ్యక్షులు నూతి శ్రీకాంత్ గౌడ్ లను కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి,మండల యువజన సంఘం ఉపాధ్యక్షులు జొన్నగంటి మహేష్,జొన్నగంటి కిరణ్,గుండ్ల అశోక్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఆలేరులో బీర్ల ఐలయ్య గెలుపు ఖాయం'

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**



ఆలేరులో కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు ఖాయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వమించిన ముఖ్యుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ తో కలిసి మాట్లాడారు. ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, బీర్ల.ఐలయ్య చేస్తున్న సేవలు మరువలేనివి అందుకు కృతజ్ఞతగా ఐలయ్య గలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎజాస్,మాజీ సర్పంచ్ లు ఆకవరం. మోహనరావు, సందుల. సురేష్,ఎస్ సి సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం.వెంకటస్వామి, మాజీ ఎంపీపీ ఎగ్గిడి. యాదగిరి, ఆలేరు మండల వర్కింగ్ ప్రసిడెంట్ సిరిగిరి. విద్యా సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాలకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీ ఆలేరు నియోజకవర్గం అభ్యర్థి బీర్ల. ఐలయ్య సమక్షంలో మంగళవారం, బిఆర్ఎస్ నాయకులు, ఆలేరు పట్టణ, కురుమ సంఘం అధ్యక్షులు ఎగిడి.లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీర్ల. ఐలయ్య ఆయనకు కాంగ్రెస్ పార్టీ కండువాకు కప్పారు. ఈ కార్యక్రమంలో బహదూర్ పేట మాజీ సర్పంచ్, కుల. నరసింహులు, ఎగిడి. శ్రీశైలం,పేరపు .సిద్ధులు,తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట:** మండలంలోని పల్లివాడ గ్రామ బేడ బుడగ జంగాల కాలనీ నుండి బీఆర్ఎస్‌కు చెందిన 200 కుటుంబాలు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, కడమంచి స్వామి ఆధ్వర్యంలో త్వరలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కళ్లెం సాయిబాబు, మాజీ వార్డు సభ్యులు కళ్లెం నరసింహ, కడమంచి సైదులు, కడమంచి ఎల్లయ్య, కళ్లెం సాయిలు, కళ్లెం బిక్షం, నరసింహ, శిరీషాల, కడమంచి భాస్కర్, మల్లేష్, కళ్లెం శివరాజ్, కళ్లెం స్వామి, సల్ల సైదులు, సల్ల నరసింహ, కడమంచి సైదులు, శ్రీను, కళ్లెం ఎల్ల స్వామి, బయన్న, కళ్లెం ఉపేందర్, శ్రీకాంత్ పరశురాం, నరసింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-వలిగొండరూరల్**



మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నుండి ప్రధాన కార్యదర్శి బంగారి మహేష్ కుమార్, గుండు శీను, మీసాల సైదులు, మీసాల గణేష్, బంగారి వెంకటేష్, బంగారి ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి సమక్షంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుండు స్వామి, యూత్ అధ్యక్షులు మీసాల స్వామి, గ్రామ సర్పంచ్ మీసాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా యూనివర్సిటీకి ఎంపిక

**నవతెలంగాణ-నకిరేకల్**

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన యూనివర్సిటీ స్థాయి ఇంటర్ కాలేజ్ మీట్ రెస్లింగ్‌లో జోన కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థి జీ మౌనిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. వెస్టిలింగ్ విభాగంలో ఆల్ ఇండియా యూనివర్సిటీకి అర్హత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. మౌనిక ఆల్ ఇండియా యూనివర్సిటీకి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం అభినందించింది.

## రాజకీయ శూన్యతతోనే ఆరోపణలు బీఆర్ఎస్

**నవతెలంగాణ-మిర్యాలగూడ**

రాజకీయ శూన్యతతోనే ఎమ్మెల్యే భాస్కర్ రావు పై కాంగ్రెస్ అభ్యర్థి బీఎల్ఆర్ ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు తిరునగరు భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి లు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భాస్కర్ రావు ని రాజకీయంగా ఎదుర్కొనే సత్తా లేక బీఎల్ఆర్ అవినీతి ఆరోపణలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి పై చర్చకు రావాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో నాయకులు నాగార్జున చారి, యాదగిరి రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నవతెలంగాణ-చిట్యాలటౌన్**

ఆగి ఉన్న ట్యాంకర్ ని బైక్ ఢీ కొట్టిన ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం కేసముద్రం తన స్వగ్రామానికి పల్సర్‌బైక్‌పై వెళుతున్న సల్లగుండ్ల సైదులు వేల్మినేడు గ్రామశివారులోనికి రాగానే అజాగ్రత్తగా నిలిపి ఉంచిన ట్యాంకర్‌ని వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే సైదులు మృతిచెందారు. కేసునమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తమై నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు చిట్యాల ఎస్ఐ ఈ రవి తెలిపారు.

## తండ్రి గెలుపుకోసం తనయుడి ప్రచారం

**నవతెలంగాణ-దామరచర్ల**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్ రావు గెలుపు కోసం ఆయన తనయుడు ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్. సిద్దార్థ ప్రచారం నిర్వహించారు. మండలం లోని కొండ్రపోలు, రాళ్ళవాగుతండా గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిన్న పెద్దలతో మమేకం అవుతూ ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను వివరిస్తూ. కర పత్రాలను పంపిణీ చేశారు. కెసిఆర్ పాలనలో వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా జరుగుతుందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని చెప్పారు. ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే ఈ నెల 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి భాస్కరరావు ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## దళితులను విస్మరిస్తున్న కోమటిరెడ్డి

**నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్**

భువనగిరి ఎంపీ, నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దళితులను విస్మరిస్తున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ ఆరోపించారు. ఓడిపోయిన అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఎన్నడూ నల్లగొండకు రాలేదని.. ఎవరి బాగోవులు పట్టించుకోలేదని విమర్శించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కుటుంబ సభ్యుడిగా ఉంటూ పార్టీకి ఎంతో కష్టపడి పని చేశానని తెలిపారు. దళితులమైన సొంత డబ్బులతో కార్యకర్తలకు అండగా ఉంటూ వస్తున్నానని తెలిపారు. తామంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పని చేస్తూ ఉంటే దుబ్బాక నరసింహ రెడ్డి, కొండేటి మల్లయ్య వర్గాలంటూ వారి అనుచరులు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వర్గాల ను సృష్టించి పార్టీకి దూరం చేసే కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. గతంలో 11వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి 30 లక్షల రూపాయలను సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని ఆర్థికంగా నష్టపోయిన ఏనాడూ కోమటిరెడ్డి పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, బీసీ సంఘాల నాయకులు కత్తుల శివరాజు, కత్తుల గోవర్ధన్, చింత లక్ష్మయ్య, బోయ అనిల్, కత్తుల రాజు, నగేష్, లక్ష్మణ్, కొండేటి చింటూ, రాంబాబు, కాసర్ల శివకుమార్ ఉన్నారు.

## మాజీ ఉపసర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక

**నవతెలంగాణ-నకిరేకల్**

నకిరేకల్ మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశ%శీ%ను మర్యాద పూర్వకంగా కలిసి రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్తలపై కేసీఆర్ పలుమార్లు అసహనం

**నవతెలంగాణ-నిడమనూరు**

మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అనుముల వద్ద జరిగిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో పలుమార్లు ముఖ్యమంత్రి కేసీఆర్ అసహనానికి గురయ్యారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ప్రభుత్వం గత పదేండ్ల లో చేపట్టిన అభివృద్ధిని గురించి సభలో మాట్లాడుతుండగా కార్యకర్తలు ప్లకార్డులు పట్టి నినాదాలు చేస్తూ గట్టిగా అరవడంతో ఆయన ప్రసంగం మధ్యల మధ్యలో వారిని వారించారు. అయినా నినాదాలు ఆగకపోవడంతో ఆయన తీవ్ర అసహహానికి గురై వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమన్వయం పాటించాలని చెప్పినప్పటికీ వారు నినాదాలు ఇవ్వడంతో ఆయన వారిపై కోపంతో ఊగిపోవడంతో పక్కనే ఉన్న నాయకులు కార్యకర్తలను సముదాయించి సర్ది చెప్పారు.

# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

- **కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్**

**నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్**

స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో ముఖ్యమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్, ఆర్ కన్నన్, కే. బాలసుబ్రమణ్యం అన్నారు. మంగళ వారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో మైక్రో ఆబ్జర్వర్లకు శిక్షణ కల్పించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో కీలక పాత్ర వహిస్తారని, పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే రిటర్నింగ్ అధికారుల, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తేవాలన్నారు. పోలింగ్ ముందు మాక్ పోల్, ఓటింగ్ గది, పోలింగ్ స్టేషన్ ను పరిశీలించాలని సూచించారు. అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేలా మైక్రో అబ్జర్వర్ లు విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి వారికి ఇచ్చిన



ఫార్మాట్ లో అబ్జర్వర్లకు నివేదిక సమర్పించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని, ఈవీఎం వీవీప్యాట్ లను ఉపయోగించే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్వి. కర్ణన్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు స్లిప్‌ల పంపిణీకి చర్యలు తీసుకోవాలి




- **జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్పరాజ్ అహ్మద్**

**నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్**

అసెంబ్లీ ఎన్నికలలో ఓటర్లందరికీ తప్పనిసరిగా ఓటరు స్లిప్పులు పంపిణీ చేసే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ అన్నారు.మంగళవారం హైదరాబాద్ నుండి జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి వెబ్ కాస్టింగ్ నిర్వహణ, ఓటరు స్లిప్పుల పంపిణీ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు సంబంధించి ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు.దీనికి అవసరమైన మేర యంత్రాంగం సిద్ధం చేసుకోవాలని, స్థానికంగా అందుబాటులో ఉండే కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న యువతను వెబ్‌కాస్టింగ్ కోసం వినియోగించుకోవాలని సూచించారు.ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఓటరు స్లిప్పుల అందలేదని గతంలో అనేక ఫిర్యాదులు ఉన్నాయని, వీటి నివారణ కోసం ఎన్నికల కమిషన్ ముందస్తుగా ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించిందని, పోలింగ్ కేంద్రాల వారిగా ఓటరు స్లిప్పుల ముద్రణ చేసి వాటి పంపిణీ పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఓటరు స్లిప్పుల పంపిణీ పర్యవేక్షణ కోసం నోడల్ అధికారి నియమించాలని, ఓటరు స్లిప్పుల పంపిణీ అంశంలో ఫిర్యాదులు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.రాజకీయ పార్టీల బీఎల్‌ఏలను సైతం ఓటరు స్లిప్పుల పంపిణీలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. స్లిప్పుల పంపిణీపై ప్రతిరోజూ నివేదికలు సమర్పించాలని, ప్రతి ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థులకు, వారి అనుచరులకు సీ విజల్ యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావు, అదనపు కలెక్టర్ సీ హెచ్.ప్రియాంక, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీ కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే**

**నవతెలంగాణ-భువనగిరిరూరల్**

పకడ్బందీ కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాన్ఫరెన్స్ హాలులో వివిధ విభాగాలకు చెందిన ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల పనులపై సమీక్షించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు అత్యవసర విభాగలకు చెందిన వారికి 12-డి ఫామ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా స్టేషనరీ, ఎన్నికల సామాగ్రి, ఓటింగ్ కంపార్ట్మెంట్స్ క్రమపద్ధతిలో పంపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కోసం కవాల్సిన కండిషన్‌లో ఉన్న బస్సులు, వాహనాలు, సిబ్బందితో సహా రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, ఆర్టీటిసి, ఆర్టిఏ అధికారుల సమన్వయంతో పూర్తి చేసుకోవాలన్నారు. వాటికి జీపీఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఓటు విలువ తెలియచేస్తూ ఓటరు చైతన్యంపై స్వీప్ ప్రచార కార్యక్రమాలు




ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. మీడియలో అభ్యంతకర వార్తలను పరిశీలించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్, యూట్యూబ్, సోషల్ మీడియాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారులు తమకు నిర్దేశించిన ఎన్నికల పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**నవతెలంగాణ-నిడమనూరు**

నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరులో ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాల ఏర్పాట్లను ఎన్నికల పరిశీలకులు అర్. కన్నన్ (ఐఏఎస్) తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించారు. మంగళవారం నిడమనూరులోని ఆదర్శ పాఠశాల, కళాశాల సందర్శించి శిక్షణా తరగతులు,మూడవ విడత శిక్షణలో పోలింగ్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అంశాలపై చర్చించి రిటర్నింగ్ అధికారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఓటర్లే అధికం

నవతెలంగాణ-కోదాడరూరల్

నియోజకవర్గ ఓటర్లలో పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు.ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్‌కేంద్రాలు ఉన్నాయి.కాగా 6 మండలాలకు సంబంధించిన ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి... మోతె మండలంలో 48 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు.పురుషుల ఓటర్లు 18312మంది, స్త్రీల ఓటర్లు 18468 మంది, ఇతరులు నలుగురు మొత్తం ఓటర్లు 36784 మంది ఉన్నారు. మునగాల మండలంలో 44 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. పురుషుల ఓటర్లు 17653 మంది, స్త్రీల ఓటర్లు 18623 మంది, మొత్తం ఓటర్లు 35976 మంది ఉన్నారు. చిలుకూరు మండలంలో 38 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు. పురుషుల ఓటర్లు 15551 మంది, స్త్రీల ఓటర్లు 16404 మంది, మొత్తం ఓటర్లు 31955 మంది ఉన్నారు. అనంతగిరి మండలంలో 33 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. పురుషుల ఓటర్లు 12315 మంది, స్త్రీల ఓటర్లు 12920 మంది, ఇతరులు ఒక్కరు కాగా మొత్తం ఓటర్లు 25236 మంది ఉన్నారు. కోదాడ మండలంలో 104 పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేశారు.పురుషుల ఓటర్లు 42310 మంది, స్త్రీల ఓటర్లు 45295 మంది, ఇతరులు 9మంది మొత్తం ఓటర్లు 87614 మంది ఉన్నారు.నడిగూడెం మండలంలో 29 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.పురుషుల ఓటర్లు 11898 మంది, స్త్రీల ఓటర్లు 12090 మంది, ఇతరులు ఒక్కరు కాగా మొత్తం ఓటర్లు 23989 మంది ఉన్నారు.నియోజకవర్గంలో మొత్తం పురుష ఓటర్లు 118039 కాగా మహిళా ఓటర్లు 123500 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.ఇతరులు మొత్తం 15 మంది నియోజకవర్గ మొత్తం ఓటర్లు 241554 మంది ఓటర్లు ఉన్నారు.



## సోషల్ మీడియా అడ్మిన్స్ జాగ్రత్త

నవతెలంగాణ-చింతలపాలెం

సోషల్ మీడియా అడ్మిన్స్ జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ఎ సైదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎన్నికల నియమావళి అమలులో ఉన్నది, ప్రతిఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని, ఇతరులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా, అవమానపరిచే విధంగా ప్రచారం చేయడం, రూమర్స్ సృష్టించడం, రాజకీయ పార్టీల, నాయకుల గురించిన విషయాలను తప్పుడు ప్రచారం చేయడం లాంటివి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తే సంభందిత వ్యక్తులు, వాట్సాప్ అడ్మిన్‌లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాలధారణ స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

కార్తీక మాసం మొదటిరోజు మంగళవారం వివిధ దేవతా మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యముగా భావిస్తున్నానని తిరుమలగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు.కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శబరి నగర్ అయ్యప్ప స్వామి దేవాలయంలో వివిధ దేవత మాల ధారణ స్వాములకు 45 రోజులపాటు ఐదు లక్షల రూపాయల సొంత వ్యయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మీల వాసుదేవ్, అయ్యప్ప దేవాలయ కమిటీ అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్, కార్యదర్శి ఎలుగురి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, పైడిమర్రి కేశవులు, నరేంద్రుని విద్యాసాగర్, మట్టపల్లి రాధాకృష్ణ, గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి , జె పి టి గురుస్వామి, మిర్యాల సంపత్ మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వర్‌రావు, మీలా వంశీ,రాచకొండ శ్రీను, మంచాల రంగయ్య, భాస్కరాచారి, బజ్జూరి శ్రీనివాసు,నర్సిరెడ్డి,రాజేష్,గజ్జి ఉపేందర్, దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాజాపై ఇజ్రాయిల్ దాడులను ఖండించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రపంచంలోని ప్రతిఒక్కరూ ఒక్కరు ఖండించాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు.మంగళవారం బాలల దినోత్సవ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హమాజ్ ఉగ్రవాదులపై దాడుల పేరుతో ఇజ్రాయిల్ ప్రభుత్వం గాజా పట్టణంపై విచక్షణారహితంగా దాడులు చేయడాన్ని ఖండిస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో అరుణ,వీరమ్మ, లింగమ్మ, సోమలక్ష్మీ, వెంకటమ్మ, లక్ష్మీ, విజయ,మంగమ్మ పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి


నవతెలంగాణ-చివ్వెంల

నిరుద్యోగ యువతను మోసం చేసిన కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు ధరావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం బీబీ గూడెంలో నిర్వహించిన లంబాడీ విద్యార్థి సేన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఎన్నికల్లో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని మోసం చేసిన కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడని ప్రశ్నించారు.సూర్యాపేట నియోజకవర్గంలో ఒక గిరిజన కుటుంబానికి బీఆర్ఎస్ అభ్యర్థి జగదీశ్‌రెడ్డి గిరిజనబంధుబందు ఇవ్వలేదని ఆరోపించారు.జగదీశ్‌రెడ్డిని ఓడించడమే గిరిజనుల ఏజెండా అన్నారు.ఈ సమావేశంలో లంబాడీ విద్యార్థి సేన రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ్ నాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు హరీశ్‌నాయక్ ,నియో జకవర్గ అధ్యక్షులు నర్సింహనాయక్ ,జిల్లా ఉపాధ్యక్షులు వీరన్న నాయక్, తుంగతుర్తి అధ్యక్షులు రమేష్ నాయక్,కొర్ర శ్రీనివాస్ నాయక్, తరుణ్‌నాయక్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమవీరుల మధ్య పోరు

- నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో?
- తుంగతుర్తి నియోజకవర్గ బరిలో గాదరి కిశోర్‌కుమార్, మందుల సామేల్
- ఇద్దరిదీ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖపాత్రే



నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి(ఎస్సీ) నియోజకవర్గంలో ఇద్దరు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో పాల్గొన్న వీరుల మధ్య ఎన్నికల సమరం ప్రారంభమైంది.అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు కావడంతో ప్రచారం మొదలుపెట్టారు.బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే ఉస్మానియా ఉద్యమ కెరటం యువనేత హ్యాట్రిక్ విజయం కోసం డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ మళ్లీ రంగంలోకి దిగారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మందుల సామేల్‌ను ఆ పార్టీ రంగంలోకి దింపింది.వీరిద్దరూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ శక్తివంచన లేకుండా కృషి చేశారు.మందుల సామేల్ బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేసి,తుంగతుర్తి నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమవ్యాప్తికి,పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో 2014,2018 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీటు ఆశించగా గాదరికి టికెట్ దక్కడంతో సామేల్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని కేసీఆర్ చెప్పడంతో పార్టీ గెలుపులో కీలకంగా పనిచేశారు. ఈ క్రమంలో మందుల సామేల్ రాష్ట్ర కార్యదర్శిగా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారు. 2016 అక్టోబర్ నుండి 2021 వరకు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్‌గా పనిచేశారు.చివరి ప్రయత్నంగా 2023లోను బీఆర్ఎస్ టికెట్ రాకపోవడంతో మందుల సామేల్ సెప్టెంబర్ 17న కాంగ్రెస్‌లో చేరారు.నియోజకవర్గంలో అత్యధికంగా ఉన్న మాదిగ సామాజిక వర్గాన్ని,పార్టీ ఆవిర్భావం నుంచి సామేల్‌కు ఉన్న పరిచయాలను పరిగణలోకి తీసుకొని కాంగ్రెస్ టికెట్ కేటాయించింది.తొమ్మిదిన్నరేండ్లకాలంలో తుంగతుర్తి నియోజకవర్గానికి రూ.వేల కోట్లు కేటాయించి, నియోజకవర్గం రూపురేఖలు మార్చానని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ చేశానని, కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,హ్యాట్రిక్ విజయం తనదేనన్న ధీమాలో గాదరి ఉన్నారు.కాగా బీఆర్ఎస్ ఆవిర్భావం నుండి గ్రామగ్రామాన పార్టీ దిమ్మెలు కడుతూ గ్రామ,మండల శాఖలను ఏర్పాటు చేసి పార్టీ పటిష్టతకు కృషి చేశారు.నియోజకవర్గంలోని అడ్డగూడూరుమండలం ధర్మారం గ్రామానికి చెందిన మందుల సామేల్ అందరికి సుపరిచితుడు.ఉద్యమకాలం నుండి నియోజకవర్గంలో మంచి గుర్తింపు ఉంది.కాంగ్రెస్ ఓటర్లతో పాటు,నియోజకవర్గంలోని మందుల సామేల్ అభిమానులు,సామాజికవర్గం కలిసొచ్చే అంశం.ఈ క్రమంలో వీరిద్దరి మధ్య జరగబోయే పోరు రసవత్తరంగా మారనుంది.అభివృద్ధి పేరుతో ఒకరు ( కిషోర్ కుమార్), నియోజకవర్గంలో పార్టీ ఏర్పాటుకు,పటిష్టతకు,కృషి చేశానని, తెలంగాణ ఇచ్చిన సోనియా కృతజ్ఞత కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని మరొకరు(సామేల్).మరి నియోజకవర్గ ప్రజలు ఎవరికి పట్టంకట్టనున్నారో, డిసెంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే.

తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యేలు

1. 1967- భీమిరెడ్డి నర్సింహారెడ్డి- సీపీఐ(ఎం)
2. 1972-జి. వెంకటనర్సయ్య - స్వతంత్ర
3. 1978- మల్లు స్వరాజ్యం- సీపీఐ(ఎం)
4. 1983- మల్లు స్వరాజ్యం-సీపీఐ(ఎం)
5. 1985- రాంరెడ్డి దామోదరరెడ్డి- కాంగ్రెస్
6. 1989- రాంరెడ్డి దామోదరరెడ్డి- కాంగ్రెస్
7. 1994- రాంరెడ్డి దామోదరరెడ్డి- స్వతంత్ర
8. 1999- సంకినేని వెంకటేశ్వరరావు- టీడీపీ
9. 2004- రాంరెడ్డి దామోదరరెడ్డి- కాంగ్రెస్.
10. 2009- మోత్కుపల్లి నర్సింహులు- టీడీపీ
11. 2014- గాదరి కిశోర్ కుమార్- టీఆర్ఎస్.
12. 2018- గాదరి కిశోర్‌కుమార్- టీఆర్ఎస్

1967లో తుంగతుర్తి నియోజకవర్గం ఏర్పాటైన నాటినుండి నేటి వరకు 12 సార్లు ఎన్నికలు నిర్వహించగా 3 సార్లు కాంగ్రెస్, 3 సార్లు సీపీఐ(ఎం),2 సార్లు టీడీపీ, రెండుమార్లు స్వతంత్ర అభ్యర్థులు,రెండుమార్లు బీఆఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.

# నేడు ఉపసంహరణలు

- షురూ అయిన బుజ్జగింపుల పర్వం
- అసంతృప్తులకు పదవుల ఎర
- పార్టీ అధికారంలోకి వస్తే న్యాయం
- ప్లీజ్.... ప్లీజ్ అంటూ బుజ్జగింపులు,
- ఉత్కంఠ భరితంగా మారిన రమేశ్‌రెడ్డి నామినేషన్

నవతెలంగాణ-సూర్యాపేట

ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల ప్రక్రియ తర్వాత నేటితో ఉపసంహరణ గడువు ముగుస్తుండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు రెబెల్స్‌ను బుజ్జగించే పనిలో నిమగ్నమయ్యారు.జిల్లాలో టికెట్లను ఆశించి బంగ పడిన చాలామంది రెబల్‌గా నామినేషన్లు వేశారు. దీంతో రెబల్స్ బరిలో నిలిస్తే ఓట్లు చీలి ఎక్కడ పరాజయం పొందుతామనే భయంతో బీఫామ్ పొందిన అభ్యర్థులు వణికి పోతున్నారు.ఈ క్రమంలో అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థుల ఇంటిబాట పడుతున్నారు. ప్లీజ్.... ప్లీజ్ మాకు న ష్ ట ం క ల ి గ ి ం చ వ ద ్ ద ం ట ూ బతిమాలుతూన్నారు.పార్టీ అధిష్టానం కూడా రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకోవాలని గాడ్ ఫాదర్‌లతో చెప్పిస్తున్నారు. అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ,ఎంపీ పదవి, నామినేటెడ్ పదవులు ఇస్తామంటూ ఎరవేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో అసంతృప్తులు బరిలో ఉన్నారు. వారిని నిలవరించడానికి రాష్ట్ర నేతలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా కాంగ్రెస్‌లో పరిశీలిస్తే పార్టీలో అసమ్మతి జోరు అధికంగా ఉంది. సూర్యాపేటలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి టికెట్ దక్కినప్పటినుండి ప్రధానంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నారు.ఈ క్రమంలో ఆయన తన కుటుంబంతో కలిసి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన విషయం తెలిసిందే.దీంతో పాటు ఆయన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారు.ఇందుకు గాను ఆయన తన వర్గీయులతో కలిసి పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ బుజ్జగింపులు కమిటీ ద్వారా అసంతృప్తులను, రెబల్స్ ను బుజ్జగిస్తుంది.ఈ క్రమంలో పటేల్ రమేశ్‌రెడ్డికి ఏఐసీసీ, టీపీసీసీల నుండి పలుమార్లు ఫోన్లు వచ్చినట్టు సమాచారం.ఇదిగాక దామన్న కూడా అధినాయకత్వంతో రమేశ్‌రెడ్డి గురించి చర్చించినట్టు తెలిసింది.ఆయనకు ఎంపీ లేదా ఎమ్మెల్సీ ఆఫర్ ఇస్తున్నట్టు ప్రచారం సాగుతోంది.కానీ రమేశ్‌రెడ్డి మాత్రం ఇవేవీ పట్టించుకోకుండా వార్డుల్లో తిరుగుతూ సింహం గుర్తుకు ఓటేయమని ప్రజలను కోరుతున్నారు.అగ్ర నాయకులు రమేశ్‌రెడ్డితో మున్ముందు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని పార్టీ నిర్ణయించిన అభ్యర్థి కోసం కలిసికట్టుగా పనిచేయాలని ఫోన్ల ద్వారా బుజ్జగించినట్టు తెలిసింది. కాగా రమేష్ రెడ్డి మాత్రం అధిష్టానం తనను అన్యాయం చేసిందని స్వతంత్ర అభ్యర్థి గా బరి లో ఉండి తన సత్తా చాటుతానని మొండిగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి చేసుకుంటూ కార్యకర్తలకు అండగా ఉన్న తనకు టికెట్ కేటాయించకపోవడం అన్యాయం అంటూ కనిపించిన ప్రతి ఒక్కరి ఎదుట ఆయన కన్నీటి పర్యంతమవుతున్నారు.నామినేషన్ వేసిన రమేశ్‌రెడ్డి రెబల్‌గా పోటీ లో ఉండడంతో పార్టీల నాయకులు బుజ్జగించే పనిలో ఉన్నారు. కాగా బుధవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుండడంతో ఆ సమయానికి లోపే అసంతృప్తులను చల్లార్చే పనిలో అధి నాయకులు బిజీగా ఉన్నారు.మరి నేటి ఉపసంహరణల తర్వాత రెబల్స్‌గా ఎవరు బరిలో ఉంటారో... ఉండరో వేచిచూడాలి.





## పోలింగ్‌కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

**నవతెలంగాణ-పెన్‌పహాడ్**

మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని పోలింగ్‌కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు బాలకిషన్ షిండే మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామంలోని 136, 137 బూత్ లలో ఏర్పాటు చేసిన వసతులను ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని, పోలింగ్ బూతులలో ఓటర్లకు అసౌకర్యం కలిగించకుండా వికలాంగులకు, వృద్ధులకు వీల్ చైర్లు, ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలు విఘాతం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకరికంటి రవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుందరి మట్టయ్య, కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి షేక్ అఖిల్, బీఎల్వో వజ్రమ్మ, విగ్నేష్ పాల్గొన్నారు.



## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నవతెలంగాణ-మద్దిరాల**

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ 15 రోజులు పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కోరారు.స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి మందులసామేల్‌ను గెలిపించి స్థానికేతరున్ని తరిమికొట్టాలన్నారు.ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లుయాదవ్, జిల్లా నాయకులు మార్తా కృష్ణమూర్తి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బరపటి ఉపేందర్, వాసిరెడ్డిశ్రీనివాస్‌రెడ్డి, తాళ్లపల్లి సురేష్, రేసు లింగన్న, మామునూరి ఉపేందర్ పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**నవతెలంగాణ-కోదాడరూరల్**

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన కొత్తపల్లి నరసింహారావు(68),తన బావమరిది దాచేపల్లి వెంకటేశ్వర్లు రెండు రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందగా మనస్థాపానికి గురైన నరసింహారావు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. దీనిపై మృతుని కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై సాయిప్రశాంత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## కాంగ్రెస్‌లో కౌన్సిలర్లు చేరిక

**నవతెలంగాణ-కోదాడరూరల్**

కాంగ్రెస్‌లోకి చేరికల పర్వం కొనసాగుతుంది. పట్టణంలోని 8 వ వార్డు కౌన్సిలర్ బానోతు రమణానాయక్, 14వ వార్డు కౌన్సిలర్ కమదను చందర్‌రావు ఎంపీ ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఇరువురికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.తప్పనిసరిగా పార్టీలో చేరిన కౌన్సిలర్లకు అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత స్థానం కల్పిస్తామని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# 'పేర్ల్‌ఇన్ఫినిటి'లో ఘనంగా బాలల దినోత్సవం

**నవతెలంగాణ-హుజూర్‌నగర్**

పట్టణంలోని ఫెర్ల్‌ఇన్ఫినిటి పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్,ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ మాట్లాడారు.నేటి విద్యార్థులే రేపటి భావి భారత దేశ పౌరులని గుర్తించి పాఠశాలలో విద్యతోపాటు అనేక సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలు ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ పోటీల ద్వారా విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**పెన్‌పహాడ్ :** మండలపరిధిలోని అనాజిపురం ఆదర్శ పాఠశాలలో దేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు.నెహ్రూ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు.అనంతరం విద్యార్థులు స్వతంత్ర ఉద్యమ నాయకుల వేషధారణలో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




హుజూర్‌నగర్‌లో..

# బీఆర్ఎస్‌లో చేరికలు

**నవతెలంగాణ-తిరుమలగిరి**

పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన బీజేపీ సింగిల్ విండో డైరెక్టర్ భూతం రవీందర్, యువజన నాయకులు భూతం ఉమేష్, గొలుసుల మహేష్, నీరటి ఉమేష్ ఎర్రగోళ్ల ప్రవీణ్, ఎస్.కె నజీర్, రాకేష్, గణేష్, సందీప్, సోమేష్ వారితో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్నేహలత, గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్, త్రిశూల్ తొండ గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంత్రిని ఎదిరించిన పాచ్యనాయక్‌తండా మహిళల..

# కాళ్లు కడిగి నెత్తిన చల్లుకున్న వట్టెజానయ్యయాదవ్

- కాళ్లు కడిగి మీ రుణం తీర్చుకుంటా
- గెలిపిస్తే నిరంతర అభివృద్ధికి కృషి చేస్తా
- ప్రజలలో ఉండి ప్రజల కోసమే పని చేస్తా

**నవతెలంగాణ-చివ్వెంల**

అభివృద్ధిపై మంత్రిని నిలదీసి ఊరు నుంచి తరిమి కొట్టిన ప్రతి ఒక్కరికి కాళ్లు కడిగి మీ రుణం తీర్చుకుంటానని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అన్నారు.మంగళవారం చివ్వెంల మండలం



పాచ్యనాయక్‌తండాలో పలువురు మహిళల కాళ్లు కడిగి ఆ నీటిని నెత్తిన చల్లుకొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ గ్రామ ప్రజలు ఏ విధంగానైతే మంత్రి జగదీశ్‌రెడ్డిని అభివృద్ధిపై నిలదీశారో, నేను కూడా ఆ విధంగానే పోరాటం చేశానన్నారు.అభివృద్ధిపై పోరాటం చేస్తే ఒక్కరోజులోనే 75 అక్రమ కేసులు నమోదు చేయించి ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు.ఈరోజు గ్రామాలలో కూడా జగదీష్ రెడ్డిని అభివృద్ధిపై నిలదీస్తున్న, ప్రజలు మొహం మీదనే ఓట్లు వేయమని చెబుతున్నా సిగ్గు లేకుండా ఓట్లు అడుగుతున్నారని అన్నారు.సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోనీ గ్రామాల తో పాటు పట్టణంలో కూడా బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు..జానన్న రావాలి... దొరల పెత్తనం పోవాలనే నినాదం నియోజకవర్గ వ్యాప్తంగా మారు మోగిపోతుందని పేర్కొన్నారు.సద్దల చెరువు కట్టమీద ఐదు కోట్లు ఖర్చుపెట్టి 95 కోట్లు మంత్రి వెనకేసుకున్నాడన్నారు.ఈ సమావేశంలో ఐలాపురం సర్పంచ్ బోడబట్ల సునీత శ్రీను, కౌన్సిలర్లు దిరావత్ నీలాబాయి లింగ నాయక్, గండూరి రాధిక రమేష్, మాజీ ఎంపీటీసీ గడ్డం సైదులు, కుంభం నాగరాజు, మీరా అక్బర్, దేశబోయిన సురేష్ యాదవ్, శ్రావణపల్లి లలిత, పెరుమాళ్ళ కవిత ధరావత్ సుధాకర్, కిరణ్, సురేష్, అనిల్, వీరన్న, రవి, బాల తదితరులు పాల్గొన్నారు.

